# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 14
సంచిక: 04
ఏప్రిల్ 2025
వెల: రూ. 5/-



చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 22న జరిగిన ఫెడరేషన్ జిల్లా మహాసభల ప్రారంభ సమావేశ దృశ్యాలు





చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 22న జరిగిన ఫెడరేషన్ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి హాజరైన జర్నలిస్టులు




పాడేరు కాఫీ హౌస్‌లో జరిగిన ఎపిడబ్ల్యుజెఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మహాసభ దృశ్యం



కాకినాడ జిల్లాకు కొత్తగా వచ్చిన పోలీస్ సూపరింటెండెంట్‌ను కలిసి అభినందనలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 14 ఏప్రిల్ 2025 సంచిక: 4**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| మీడియా మార్గదర్శిగా వ్యవహరించాలి .............. | 4 |
| కాకినాడ ఎస్పిని కలిసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ............. | 6 |
| విలేకరుల సంక్షేమమే ధ్యేయంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ కృషి ............................... | 7 |
| డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ ........................ | 8 |
| సాక్షి సంపాదకునితో పాటు జర్నలిస్టులపై కేసు ............ | 10 |
| సనాతన ధర్మం .......................... | 11 |
| శృంగారం కోసం ఉద్యోగులకు 36 గంటల సెలవు ...................... | 15 |
| సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు ................................ | 16 |
| ఏలూరు సాక్షి కార్యాలయంపై దాడి ---------------- | 18 |
| కుప్పం నియోజకవర్గ ఎపిడబ్ల్యుజెఎఫ్ కమిటీ ..................... | 19 |
| గుంటూరు ఎపిబిజెఎ కమిటీ ఎన్నిక ....... | 24 |
| కప్పు కాఫీ కొట్టు ఉద్యమ స్ఫూర్తి రగిలేట్టు ...... | 25 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY G. Anjaneyulu on behalf of Andhra Pradesh Working Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# రాజకీయ క్రీడలో జర్నలిస్టులు విలవిల

రాజకీయ పార్టీలు మీడియా యాజమాన్యాల మధ్య ఏర్పడిన అనైతిక పొత్తు కారణంగా జర్నలిస్టులు విలవిలలాడిపోతున్నారు. గుత్తి విలువలు కాపాడాలని చెప్పే అన్ని పక్షాలు ఈ విషయంలో మాత్రం మౌనం వహిస్తున్నాయి. లాభార్జన ధ్యేయంగా చేసుకున్న యాజమాన్యాలు తమకు ఎక్కడ ఎక్కువ లాభం కలుగుతుందో చూసుకుని ఆ రాజకీయం పక్షం వైపు మొగ్గు చూపించే ప్రయత్నాలు చేస్తున్నాయి. యాజమాన్యాల ఆశలకు ఆలోచనలకు అనుగుణంగా తప్పు వృత్తికి న్యాయం లేని దుస్థితికి జర్నలిస్టులు వెళ్లిపోతున్నారు. ఫలితంగా జర్నలిస్టులు బలి పశువులవుతున్నారు. పనిచేసే మీడియా యాజమాన్యం బట్టి జర్నలిస్టులను అంచనా వేస్తున్నటువంటి పరిస్థితి. ప్రభుత్వాలు కూడా ఈ నెపంతోనే మీడియా కవరేజీకి అన్ని మీడియా సంస్థల జర్నలిస్టులను ఆహ్వానించడం లేదు ఇది విచిత్రమైన పరిస్థితి. జర్నలిస్టుల పట్ల నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాల వైఖరి ఈ విధంగా ఉంటే యాజమాన్యాలు తమ ప్రతినిధులకు అవకాశం ఇవ్వడం లేదని కోర్టులకు ఎక్కుతున్న పరిస్థితి మరో పక్కన కనిపిస్తోంది. దీనికి తోడుగా దాడుల బాధ జర్నలిస్టులకు పెరిగింది. రాజకీయ వైశాల్యాలకు జర్నలిస్టులను కేంద్రం చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. మీడియా యాజమాన్యాల లాభార్జనకు ప్రకటనల సేకరణతో పాటు అనుకూల వార్తలు రాసే పనిముట్లుగా జర్నలిస్టులు మారిపోతున్నారు. ప్రభుత్వాలు కూడా కొన్ని మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులను దూరం పెట్టడంతో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టే పథకాలు అందవేమో అని ఆందోళన జర్నలిస్టుల్లో మొదలైంది. మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతున్నప్పటికీ అక్రిడిటేషన్ల జారీ లో జరుగుతున్న తీవ్ర జాప్యం కారణంగా ఈ అనుమానాలు మరింతగా పెరుగుతున్నాయి. మన పొరుగున ఉన్న అన్ని రాష్ట్రాలు జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుంటే ప్రభుత్వం మౌనముద్ర వహించింది. ఎన్నికల సమయంలో ఇంటి స్థలాలకు సంబంధించి ఇల్లే కట్టించి ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఆ విషయమై నోరు మెదపడం లేదు. అడకత్తెరలో పోక చెక్కల నలుగుతున్న జర్నలిస్టులను కాపాడేందుకు ప్రభుత్వాలు తమ ఆలోచన ధోరణి మార్చుకోవాల్సి ఉంది. జర్నలిస్టును జర్నలిస్టుగా మాత్రమే పరిగణించే పరిస్థితి ఏర్పడాలి. రాజకీయ ముద్రలు వేయకుండా చూసే దిశగా ప్రభుత్వం యోచన చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అభిలషిస్తోంది. అందుకు తొలి అడుగుగా అక్రిడిటేషన్ల జీవో జారీ తో పాటు జర్నలిస్టులు ప్రాతినిధ్యం వహించే అన్ని కమిటీలను తక్షణమే నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.




# మీడియా మార్గదర్శిగా వ్యవహరించాలి

## మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి

ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా అని, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా బాధ్యతతో పని చేయాలని రాష్ట్ర రవాణా శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 22 జెడ్పి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నాల్గవ మహా సభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, కె. మురళి మోహన్, ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు జయరాజ్, జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్, జిల్లా కార్యదర్శి ఎస్.సలీంభాష, ఏపిబిజెఏ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా అధ్యక్షులు చాలా జయచంద్ర, జిల్లా కార్యదర్శి సి.నీరజాక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, చాలా మంది కార్గిల్ లాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలందిస్తున్నారన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించడంలో మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు తన వంతు సహాయంగా రెండు లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు ఉంటే ప్రజలలో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వంతో కలసి పని చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు గృహ నిర్మాణం,




హెల్త్ కార్డులను సమకూరుస్తున్నారని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు.

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ అక్రిడిటేషన్లు కూడా సకాలంలో అందని పరిస్థితి ఉన్నదని, ఇళ్లస్థలాల సమస్య చాలాయేళ్లుగా పెండింగ్‌లో ఉన్నదని, ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోని పరిస్థితులున్నాయని వివరించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకునేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నిరోధానికి వీలుగా చట్టబద్ధమైన రక్షణ ఏర్పాట్లు అవసరమని అందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం ద్వారా జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న చట్టాలను రద్దు చేయడం వల్ల వృత్తికి రక్షణ లేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నింటికంటే జర్నలిజం వృత్తిని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జర్నలిజాన్ని కాపాడుకుని జర్నలిస్టును రక్షించుకోవలసిన స్థితి నెలకొనడం విచారకరమని ప్రభుత్వంతో సహా అన్ని రాజకీయ పక్షాలు జర్నలిజాన్ని కాపాడేందుకు సంసిద్ధులు కావాలని కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడులు లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, ఖచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. సామాన్య ప్రజలు సమాచారం కొరకు వార్తా పత్రికలు, న్యూస్ ఛానల్స్‌ను ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తా ప్రసారాలు చేయాలని కోరారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు ఉండాలని సూచించారు. పాత్రికేయ వృత్తి చాలా పవిత్రమైనదని, పారదర్శకంగా సమాజ హితం కోసం పని చేయాలని తెలిపారు. పత్రికారంగంలో సముచితమైన విమర్శలు అవసరమని, సమాజం లోని సమస్యలను అర్థవంతంగా తెరపైకి తీసుకురావలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కోరారు.

చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో జరిగే విషయాలను వాస్తవంగా ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయని, నియోజకవర్గంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే

సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులకు గృహాల మంజూరు విషయాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. భయం పక్షపాతం లేకుండా, కులం, పార్టీలకు అతీతంగా వార్తలను ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి ఉండాలన్నారు. పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానన్నారు.




పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో పత్రికా రంగం ముందుండాలని, సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు. జర్నలిస్ట్ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాధ్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్ధాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేస్తుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృషితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి వెనకడుగు వేయబోయనని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా వెలికితీయడంలో పత్రికా రంగం స్వేచ్ఛగా వ్యవహరించాలన్నారు.

ఈ కార్యక్రమం లో భాగంగా చిత్తూరు శాసన సభ్యులు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన మొత్తం రూ. 5,20,000 కు సంబంధించిన మెగా చెక్కు ను పాత్రికేయులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అతిథులను సన్మానించి మెమెంటోలను అందజేశారు.

# కాకినాడ ఎస్పీని కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మీడియా,పత్రికలు ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచి పని చేస్తాయన్నారు. ఇటీవలకాలంలో జర్నలిస్టల పని చాల క్లిష్టంగా తయారయిందని ఆ పరిస్థితిని చక్కదిద్ది స్వేచ్ఛాయుత వాతావరణంలో జర్నలిస్టులు పనిచేసేందుకు అనువైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేయాలని ఆయనకు ఫెడరేషన్ ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది. జిల్లాలోని పరిస్థితులను ఆయనకు వివరించారు. .జర్నలిస్టులపై నేరుగా, సోషల్ మీడియా ద్వారా కొంతమంది ఉద్దేశపూర్వకంగా బెదిరింపులకు దిగుతున్న ఉదాహరణలను ఆయనకు వివరించారు. తప్పు ఎవరు చేసినా విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఒక వేళ చట్టానికి వ్యతిరేకంగా జర్నలిస్టులు తప్పు చేసినా క్షమించవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలపై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎస్పీను కలసిన వారిలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి. శోభన్ బాబు, మీడియా కార్యదర్శి పుర్రె త్రినాథ్, నాయకులు వి. శ్రీనివాసరావు, చిరంజీవి కుమార్, రాం ప్రసాద్, చోడిశెట్టి సతీష్ తదితరులు ఉన్నారు.



# విలేకరుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి

రాష్ట్ర విలేకరుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తున్నట్లు ఆసంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఏప్రిల్ 23న పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి ప్రస్తావించారు. ఇటీవలకాలంలో జర్నలిస్టులపై పోలీసుల వత్తిడి పెరిగిందని, ఆదోని పోలీస్‌స్టేషన్‌పై వార్త రాసిన ఆక్కడి విలేకరులపై కేసులు బనాయించారని, వార్తకు ఆధారాలు చూపించాలని వేధించారని ఈ ధోరణిలో మార్పురావాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాల్లో ఎస్.పిల నేతృత్వంలో కమిటీలు పనిచేసేవని చాలాయేళ్లుగా వాటి నియామకం జరగడం లేదన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ కూడా లేకపోవడంతో ఆపదలో ఉన్న జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జర్నలిస్టులకు మారుతున్న పరిస్థితుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా పునశ్చరణ తరగతులు నిర్వర్తించే బాధ్యత చూసేందుకు పూర్తిస్థాయిలో మీడియా అకాడమీని పనిచేయించాలని, అందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ల జీవోను వీలైనంత త్వరగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపునకు సంబంధించి గత ప్రభుత్వం జీవో తీసుకువచ్చి, దరఖాస్తులను స్వీకరించిందని వాటి పరిస్థితిపై స్పష్టత అవసరమని, జర్నలిస్టుల ఇంటిస్థలంపై కూటమి ప్రభుత్వం ఎటువంటి వైఖరి తీసుకుంటుందో వివరించి జర్నలిస్టుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరాఅ. కేవలం జర్నలిస్టులను భయపెట్టేందుకు తెచ్చిన 2430 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి వందకోట్ల రూపాయలతో ప్రత్యేక నిధిని ఏర్పాటుచేయాలని ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. జర్నలిస్టులకు దేశంలోని 14 రాష్ట్రాల్లో పెన్షన్ పథకాన్ని అమలుచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ అంతకంటే మెరుగైన పథకాన్ని అమలుచేసేందుకు వీలుగా ప్రభుత్వం ఒక కమిటీని నియమించి అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ఫెడరేషన్ చిత్తూరు జిల్లా మహాసభలో జర్నలిస్టుల ఆరోగ్య సేవలో భాగంగా జిల్లాలోని జర్నలిస్టుల మెడికల్ ఇన్సూరెన్స్ కోసం చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ ఐదు లక్షల ఇరవై వేల రూపాయలు అందించినందుకు ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నదని చెప్పారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లల ఉన్నత విద్యల తోడ్పాటుకు రవాణా శాఖ, చిత్తూరు జిల్లా ఇంచార్జి మంత్రి రాం ప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెండు లక్షల రూపాయలు ఇస్తానని తెలపడం జర్నలిస్టులు హర్షించదగ్గ విషయమని అన్నారు. వారికి రాష్ట్ర ఏపీడబ్ల్యూజేఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

రాష్ట్ర నాయకులు జయరాజ్ మాట్లాడుతూ

# డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్ట పరిధి నుండి జర్నలిస్టును మినహాయించాలి

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, పరిధి నుండి జర్నలిస్టులు, జర్నలిజాన్ని మినహాయిస్తూ అవసరమైన సవరణలు చెయ్యాలని హైదరాబాదు ప్రెస్ క్లబ్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

భారతదేశంలో మొదటి సమగ్ర డేటా రక్షణ చట్టం, జర్నలిస్టులు, జర్నలిజంపై గణనీయమైన ప్రభావం చూపుతుంది, ముఖ్యంగా వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్‌కు సంబంధించిన కఠిన నిబంధనల వల్ల. ఈ చట్టం వ్యక్తుల గోప్యతను రక్షించడం, డేటా ఫిడ్యూషియరీల బాధ్యతలను నిర్దేశించడం, డేటా ఉల్లంఘనలకు జరిమానాలను విధించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, జర్నలిస్టిక్ కార్యకలాపాలకు మినహాయింపు లేకపోవడం వల్ల ఈ రంగంలో అనేక సవాళ్లు ఎదురవుతాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సి వనజ అధ్యక్షత వహించారు. సమాచార హక్కుల జాతీయ ప్రచార సంస్థ ప్రతినిధులు అంజలి భరద్వాజ్ , అమ్రిత జోహ్రి , రాకేష్ దుబ్బుడు సమావేశంలో ప్రసంగించారు.

ఈ చట్టం ప్రకారం, వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడానికి ముందు సమ్మతి తప్పనిసరి. అయితే, జర్నలిస్టిక్ కార్యకలాపాలకు ఈ చట్టంలో మినహాయింపు లేదు, ఇది గత డ్రాఫ్టులలో (2018, 2019, 2021) ఉండేది. తరువాత ఈ మినహాయింపులు తొలగించబడ్డాయి. అందువల్ల జర్నలిస్టులు తమ బాధ్యతల నిర్వహణలో భాగంగా వ్యక్తిగత డేటాను సేకరించడం, ఉపయోగించడం కష్టతరం అవుతుందని వక్తలు అన్నారు

ఒక జర్నలిస్ట్ ఒక రాజకీయ నాయకుడి కార్యకలాపాలు, ఆర్థిక నేపథ్యం, లేదా ప్రయాణ వివరాలను పరిశోధించాలనుకుంటే, ఆ వ్యక్తి సమ్మతి అవసరం. ఈ సమ్మతిని తిరస్కరించే హక్కు డేటా ప్రిన్సిపల్‌కు ఉంటుంది, దీనివల్ల పరిశోధనాత్మక జర్నలిజం తీవ్రంగా ప్రభావితమవుతుందని సమావేశంలో వక్తలు పేర్కొన్నారు.

ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కూడా ఈ నిబంధన జర్నలిజం పారదర్శకత, జవాబుదారీతనాన్ని దెబ్బతీస్తుందని వాదించిందని వారు పేర్కొన్నారు.

ఒక ఎంపీ వ్యక్తిగత డేటా (సమావేశాలు, ప్రయాణాలు, ఆర్థిక లావాదేవీలు)ను జర్నలిస్ట్ సేకరించాలంటే, అనుమతి లేకుండా చట్టవిరుద్ధం అవుతుంది, ఇది ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ , ఎక్స్‌ప్రెషన్ హక్కును దెబ్బతీస్తుందని ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపారు.

ఈ చట్టం వల్ల జర్నలిస్టులకు వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడానికి అనుమతి అవసరం కావడం వల్ల, జర్నలిస్టులకు శక్తివంతమైన వ్యక్తులు లేదా సంస్థల అవినీతి, దుర్వినియోగాలను బయటపెట్టే సామర్థ్యం పరిమితం అవుతుంది. ఇది స్వేచ్ఛాయుత వాక్ స్వాతంత్ర్యం , పత్రికా స్వాతంత్ర్యంపై పరోక్షంగా ఆంక్షలు విధిస్తుందన్నారు.

రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ ప్రకారం, భారతదేశం ప్రపంచ పత్రికా స్వాతంత్ర్య ఇండెక్స్‌లో 180 దేశాలలో 161వ స్థానంలో ఉంది. ఈ చట్టం ప్రస్తుత రూపంలో అమలైతే, ఈ ర్యాంకింగ్ మరింత పడిపోయే అవకాశం ఉంది

ఈ చట్టం ప్రకారం, జర్నలిస్టులు, వార్తా సంస్థలు డేటా ఫిడ్యూషియరీలుగా వర్గీకరించబడతారు. దీని ప్రకారం, వారు

## విలేకరుల సంక్షేమమే ధ్యేయంగా

విలేకరులకు ప్రభుత్వం అందించే అక్రిడేషన్ నేరుగా జర్నలిస్టులకే అందేలా చర్యలు తీసుకోవాల్సివుందన్నారు.

రానున్న రోజుల్లో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలతో జర్నలిస్టుల కృషి కి ఏపీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంట్టుందని అన్నారు.

మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి సలీం, ఎలక్ట్రినిక్ మీడియా జిల్లా ఆధ్యక్షుడు జయచంద్ర, కార్యదర్శి చిన్నా, జిల్లా ప్రతినిధులు మురళీధర్, కడియాల మహేష్, గిరిశేఖర్, మురళీ, సతీష్ రాజు అప్పా, శ్రీనివాసులు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

డేటా ప్రాసెసింగ్ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి, సమ్మతి పొందాలి, డేటా భద్రతను నిర్ధారించాలి. ఈ బాధ్యతలు జర్నలిస్టుల పనిభారాన్ని పెంచుతాయి. వారి పరిశోధనా సామర్థ్యాన్ని పరిమితం చేస్తాయి.

చట్టాన్ని ఉల్లంఘిస్తే గరిష్టంగా 250 కోట్ల రూపాయల వరకు జరిమానాలు విధించవచ్చు, ఇది చిన్న వార్తా సంస్థలకు ఆర్థిక భారంగా మారవచ్చు.

పరిశోధనాత్మక జర్నలిజం తరచూ పెద్ద మొత్తంలో వ్యక్తిగత డేటాను సేకరించడం, విశ్లేషించడం మీద ఆధారపడుతుంది. ఈ చట్టం వల్ల ఈ ప్రక్రియ కష్టతరం అవుతుంది, ఎందుకంటే డేటా ప్రిన్సిపల్ సమ్మతి తిరస్కరించవచ్చు. ఇది అవినీతి, కుంభకోణాలను బయటపెట్టే జర్నలిస్టుల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది.

ఈ చట్టంలోని సెక్షన్ 44(3) ఆర్‌టీఐ చట్టంలోని సెక్షన్ 8(1)()ని సవరిస్తుంది, దీనివల్ల వ్యక్తిగత సమాచారం వెల్లడి చేయడం నిషేధించబడుతుంది. ఇది ఆర్‌టీఐ ద్వారా సమాచారాన్ని పొందే జర్నలిస్టుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

ఆర్‌టీఐ కార్యకర్తలు, జర్నలిస్టులు ఈ సవరణ ఆర్‌టీఐ చట్టాన్ని "నాశనం" చేస్తుందని, పబ్లిక్ ఇంటరెస్ట్ సమాచారాన్ని దాచడానికి గోప్యతను ఒక సాకుగా ఉపయోగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

యూరప్‌లోని %+ణూ=%, యూకే డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2018 వంటి చట్టాలు జర్నలిస్టిక్ కార్యకలాపాలకు మినహాయింపులను మినహాయించాయి. ఇవి పబ్లిక్ ఇంటరెస్ట్ కోసం డేటా ప్రాసెసింగ్‌ను అనుమతిస్తాయి. భారతదేశంలో ఇటువంటి మినహాయింపు లేకపోవడం వల్ల జర్నలిజం ప్రపంచ ప్రమాణాల కంటే వెనుకబడే ప్రమాదం ఉంది.

జర్నలిస్టిక్ మినహాయింపులు లేని ఏకైక ఆధునిక ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలిచే ప్రమాదం ఉందని, ఇది నాల్గవ స్థంభాన్ని బలహీనపరుస్తుంది

జర్నలిస్టిక్ కార్యకలాపాలకు మినహాయింపును కల్పించాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది,

సెక్షన్ 44(3)ని రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చెసింది. ఇది ఆర్‌టీఐ ద్వారా సమాచార యాక్సెస్‌ను పరిమితం చేస్తుందన్నారు.

డీపీడీపీచట్టం జర్నలిజం, ఆర్‌టీఐ, సోషల్ మీడియా యూజర్లపై దాడిగా పేర్కొన్నారు.

. ఈ చట్టం భ్రష్టాచారం, కుంభకోణాలను బయటపెట్టే వారిని లక్ష్యంగా చేసుకుంటుందని, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కుట్ర అని ఆందోళన వ్యక్తం చేసారు.

ఇది జర్నలిజాన్ని "పీఆర్"గా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ చట్టం, 2023 జర్నలిస్టులకు కొత్త సవాళ్లను తెస్తుంది, ముఖ్యంగా వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్‌కు సమ్మతి అవసరం. జర్నలిస్టిక్ మినహాయింపు లేకపోవడం వల్ల. ఇది పరిశోధనాత్మక జర్నలిజం, పత్రికా స్వాతంత్ర్యం, ఆర్‌టీఐ ద్వారా సమాచార యాక్సెస్‌ను పరిమితం చేసే అవకాశం ఉంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, జర్నలిస్టిక్ మినహాయింపులను పునఃప్రవేశపెట్టడం, పారదర్శక సంప్రదింపులు నిర్వహించడం, సెక్షన్ 44(3)ని రద్దు చేయడం వంటి చర్యలు అవసరమని సమావేశం డిమాండ్ చేసింది



**In St Petersburg, Russia, workers led by Father Gapon marched to Winter Palace with a petition to Tsar. Troops fired on protesters. This was Bloody Sunday on 22.1.1905.**

By 1905 Russian autocracy was declined. Strikes, unrest and mutiny sprang Russia where people were told that the Tsar a saintly father figure, inviolable, all powerful and divinely appointed. Demonstrations in St Petersburg on 22.1.1905 helped shatter this illusion. The protesters were pro-Tsar, carried pictures and banners of Tsar Nicholas II. They wished to present a petition to him. Soldiers killed 240 people. This event, Bloody Sunday, sparked revolution and turned against the autocracy. The revolution succeeded partially. The October manifesto and the 1906 constitution established a State Duma and multiparty system. Tsar maintained great power.

## సాక్షి సంపాదకునితో పాటు జర్నలిస్టులపై కేసు

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళన

పల్నాడుకు సంబంధించి ప్రచురితమైన ఒక వార్తకు సంబంధించి పోలీసులు సాక్షి దినపత్రిక సంపాదకుడు ధనంజయరెడ్డితో పాటు మరో ఆరుగురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేశారు. ఆ వార్త సాక్షి దినపత్రిక పల్నాడు ఎడిషన్‌లో, నల్లగొండ ఎడిషన్‌లో విభిన్నంగా ప్రచురితమైనాయని పోలీసులు ఆరోపిస్తున్నారు. పల్నాడు జిల్లాకు చెందిన హరిశ్చంద్ర అనే వ్యక్తిని నల్లగొండ జిల్లాలో హత్యచేశారు. ఈ హత్యకు సంబంధించి ప్రచురితమైన వార్త ఈ కేసు నమోదుకు కారణమైంది. హత్యకు గల కారణాలపై స్థానికంగా ఉన్న విలేకరి పంపిన సమాచారం ఆధారంగా ప్రచురితమైన వార్త పోలీసులు ఇచ్చిన సమాచారానికి భిన్నంగా ఉన్నదని పోలీసుల అభియోగం. ప్రచురితమైన వార్తలో ఒకవేళ పొరపాటు జరిగినప్పటికీ హత్య జరిగిన విషయం వాస్తవం. హత్యకు దారితీసిన కారణాలపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేస్తే నిజానిజాలు బయటపడతాయి. అందుకు భిన్నంగా జర్నలిస్టులపై కేసులు బనాయించడమంటే వారిని భయభ్రాంతం చేయడానికి అనే అభిప్రాయం సర్వత్రా వినవస్తున్నది. సమాజంలో వైషమ్యాలు పెచ్చరిల్లడానికి హత్యకు గల కారణాలపై రాసిన వార్త ప్రభావితం చేసే పరిస్థితి ఉన్నదని పోలీసుల భావన. హత్యలాంటి తీవ్రమైన నేరం జరగడానికి ఎలాంటి వైషమ్యాలు కారణమయ్యాయో సవివరంగా చెప్పాల్సిన పోలీసులు విఫలమయ్యారు. హత్యకు గురయిన హరిశ్చంద్ర ఏ కారణాల రీత్యా సొంత గ్రామం వదిలి, జిల్లా సరిహద్దులు దాటి ఇతర రాష్ట్ర పరిధిలో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయో చెప్పడం మానేసి జర్నలిస్టులు రాసిన వార్త వల్ల సమాజంలో వైషమ్యాలు పెచ్చుపెరుగుతాయని కేసులు బనాయించి, నోటీసులు జారీ చేయడం కేవలం వారిని భయపెట్టేందుకేనని జర్నలిస్టులు భావిస్తున్నారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళనలు సాగించారు. అక్రమ కేసులు ఎత్తివేసి నిస్పాక్షికంగా విచారణ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ దాదాపుగా అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు సాగాయి. జర్నలిస్టులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసే పరిస్థితులు కల్పించాలని కోరుకుంటున్నారు.

### సాక్షి జర్నలిస్టులపై బనాయించిన కేసులు ఎత్తివేయాలి

సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయ రెడ్డితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ఆరుగురు జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు కోరుతున్నాయి. మాచర్ల మండలంలో జరిగిన పి హరిశ్చంద్ర అనే వ్యక్తి హత్య కేసు ప్రచురణ వార్త కారణంగా సమాజంలో వైషమ్యాలు పెచ్చరిల్లుతాయనే సాకుతో కేసు బనాయించటం అక్రమం అని, హంతకులను పట్టుకుని శిక్షించాల్సిన పోలీసులు ఆ పనికి బదులుగా ఇటువంటి కేసులు బనాయించటం ఎంత మాత్రం సమంజసంగా లేదు. ప్రచురితమైన సమాచారం లో తప్పులుంటే వాటిని సవరించుకునేందుకు వివిధ మార్గాలు ఉన్నాయి. వాటిని విడనాడి మీడియాను, జర్నలిస్టులను భయభ్రాంతం చేసే వైఖరిని పోలీసులు అనుసరించటం సరైనది కాదు.

ఇటీవల కర్నూలు జిల్లా ఆదోని పోలీస్ స్టేషన్ వ్యవహారాలపై ప్రచురితమైన ఒక వార్తకు సంబంధించి కూడా ఎనిమిది దినపత్రికలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.

నేరానికి బాధ్యులైన వారిని పట్టుకుని శిక్షించేందుకు వీలుగా పోలీసు వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలని అదే సమయంలో సరైన సమాచారం నిష్పాక్షికంగా అందించే ఖచ్చితమైన వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని పోలీసు శాఖకు విజ్ఞప్తి చేస్తున్నాం.

సాక్షి దినపత్రికలో పనిచేస్తున్న సంపాదకులు ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులను భయభ్రాంతులను చేసే విధంగా ఇటువంటి చర్యలకు పోలీసులు పాల్పడకుండా చూసేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ కన్వీనర్లు వి శ్రీనివాసరావు, కే మునిరాజులు ప్రకటన విడుదల చేశారు.

# సనాతన ధర్మం



ఎం.వి.ఎస్.శర్మ

**(2023లో సనాతన ధర్మం మీద ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల అనంతరం కొంత దుమారం రేగింది. మళ్ళీ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, ప్రముఖ సినీ హీరో అయిన పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటలు, వ్యవహరించిన తీరు తెలుగు రాష్ట్రాల్లోనే గాక, పొరుగు రాష్ట్రాల్లో కూడా చర్చనీయంశం అయ్యాయి. ఈ నేపథ్యంలో సనాతన ధర్మం గురించిన అవగాహన ప్రజల మధ్య నిరంతరం పనిచేస్తూ వారిని చైతన్య పరిచే వారికి, ఇతర సామాజిక కార్యకర్తలకు, లౌకిక శక్తులకు కలిగించడం కోసం ఈ వ్యాసం కొంతైనా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం)**

సనాతనం అంటే కాలంతోబాటు మారకుండా శాశ్వతంగా కొనసాగేది అని అర్థం. మొత్తం భూమి చరిత్రతో పోల్చుకుంటే 'కాలం' అనే భావన అంత సనాతనమేమీ కాదు. ఈ భూమి ప్రస్తుత రూపంలో ఏర్పడి సుమారు 450 కోట్ల సంవత్సరాలైంది. భూమి మీద ఏకకణజీవి ఏర్పడి 180 కోట్ల సంవత్సరాలైంది. నేటి ఆధునిక మానవుడికి పూర్వులైన నరవానరాలు సుమారు 23 లక్షల సంవత్సరాల క్రితం భూమిమీద ఉనికిలోకి వచ్చాయి. ఆధునిక మానవుడికి దగ్గరగా ఉండే రూపంతో ఉన్న హెరీవెూ ఎరక్టస్లు అయిదారు లక్షల సంవత్సరాల క్రితం ఉనికిలోకి వచ్చాయి. ఆధునిక మానవులు అంటే కనీసం ఏదో ఒక రాతి పనిముట్టునైనా వాడేవారు, నిప్పును ఉపయోగించడం తెలిసినవారు అన్న ప్రమాణం బట్టి చూస్తే 40 వేల సంవత్సరాల క్రితం ఉనికిలోకి వచ్చారు.

ఎప్పటి ఆహారాన్ని అప్పుడు మాత్రమే సమకూర్చుకోగలిగిన పరిస్థితి నుండి పశు పోషణ, వ్యవసాయం ద్వారా కొంత 'మిగులు' ఆహారాన్ని సమకూర్చుకోగలిగిన శక్తి వచ్చాకనే మానవులకు చుట్టూ ఉన్న ప్రకృతి గురించి, దానితో తమకు గల సంబంధం గురించి అవగాహన ఏర్పరచుకోగలిగిన తీరుబాటు కుదిరింది. భావాలు భాషకు అతీతంగా ఉండలేవు.అలా భాషకు అతీతంగా ఉండేవి ఎమోషన్స్ మాత్రమే. (కోపం, ఆనందం, దుఃఖం, ద్వేషం, అసూయ, పగ, ప్రేమ వంటివి) కాబట్టి భాషలు వచ్చిన తర్వాత మానవుల ఆలోచనలకు రూపం ఇవ్వడం మొదలైంది. ఆ భాషలు రాత రూపం తీసుకున్నాక ఆలోచనలను లిఖితపూర్వ కంగా భద్రపరచడం మొదలైంది. ఇదంతా ఎందుకు అంటే, కాలం అనే భావనే సనాతనం కాదు అని చెప్పడమే నా ఉద్దేశ్యం. ఆ భావన ఈ భూమి మీదకి మానవులు వచ్చాక, వారు ఆలోచించే తీరుబడి సంపాదించుకున్నాక మాత్రమే వచ్చింది.

ఆలోచన మొదలవగానే ప్రశ్నలు కూడా మొదలయ్యాయి. ఈ ప్రకృతి ఎలా వచ్చింది? ఎవరు తెచ్చారు? ఎంతకాలం ఉంటుంది? పుట్టుక, చావు అంటే ఏమిటి? మరణం తర్వాత ఎక్కడికి పోతాం? వగైరా ప్రశ్నలు అప్పటినుంచీ ఉన్నవే. వీటికి ఆయా సందర్భాలలో మానవులు చెప్పుకున్న సమాధానాలను బట్టి ఆయా కాలాల సిద్ధాంతాలు, విశ్వాసాలు రూపొందాయి. దైవం అనే భావన కూడా అలా వచ్చిందే. ఆ దైవ భావనకు లక్షోపలక్షల వ్యాఖ్యానాలు ఉన్నాయి. అదే మాదిరిగా వేలాది భిన్నమైన మతాచారాలు వచ్చాయి. కొన్ని ఆచారాలు కాల క్రమంలో సమాజం చేత తిరస్కరించ బడ్డాయి. కొన్ని మారిపోయాయి. కొన్ని కొత్తవి చేరుతున్నాయి. భవిష్యత్తులో కొత్త దైవ రూపాలు,కొత్త ఆచారాలు,కొత్త విశ్వాసాలు రావు అని ఎవరైనా చెప్పగలరా?

సనాతనం అనే విషయంలో మనం ఏం నిర్ధారణకు రాగలం? మనిషి ఆలోచించ గలిగిన నాటినుంచీ దైవం అనే విశ్వాసం ఉనికిలో ఉంది అని చెప్పగలం.అదే కాలం నుంచీ ఆ విశ్వాసాన్ని ప్రశ్నించే భౌతికవాద ధోరణి కూడా ఉనికిలో ఉంది అని చెప్పగలం. ఈ విశ్వాసం,దానిని ప్రశ్నించే వాదం మానవ సమాజం ఉన్నంతకాలమూ కొనసాగుతాయి. అని కూడా చెప్పగలం. ఈ ప్రాతిపదికను అంగీకరిస్తే "నీ సనాతన వాదం– నా సనాతన వాదం" అనే వివాదం ఉండదు.

ధర్మం అంటే? మనం ఆచరించవలసినది ధర్మం. మన వ్యక్తిగత,లేదా సామూహిక మత విశ్వాసాలతో నిమిత్తం లేకుండా సమాజంలో అందరూ ఆచరించవలసిన ధర్మాలు కొన్ని ఉంటాయి.ఆయా మత విశ్వాసాలకు లోబడి ఉన్నవారు ఆచరించ వలసిన ధర్మాలు కొన్ని ఉంటాయి. విశ్వాసం ప్రధానంగా వ్యక్తిగతం.ఒకరికన్నా ఎక్కువ మందికి ఒకే విధమైన విశ్వాసం ఉన్నప్పుడు, అది దైవానికి సంబంధించినది అయినప్పుడు ఆ విశ్వాసం మతం రూపం తీసుకుంటుంది. ఆ మతాన్ని అనుసరించడం అందరికీ విధాయకం కాదు. ఆ విశ్వాసాన్ని అంగీకరించిన వారికే అది

పరిమితం. అలాగే ఒక ఊరికి మొత్తంగా కట్టుబాట్లు ఉంటాయి.అది ఆ ఊరివారి ధర్మం. ఒక కుటుంబంలో కొన్ని పద్ధతులు ఉంటాయి. అవి ఆ కుటుంబ ధర్మం.భర్త పట్ల భార్య, భార్య పట్ల భర్త,పిల్లల పట్ల తల్లిదండ్రులు, తల్లిదండ్రుల పట్ల పిల్లలు, ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు,రోగుల పట్ల వైద్యులు, ఇలా మానవులు ఆచరించాల్సిన ధర్మాలు పలు విధాలు.ఏ సందర్భంలో ఏ ధర్మం వర్తిస్తుందో దానిని పాటించాలి.

అంటే మనం ఆచరించవలసిన అనేక ధర్మాలలో మత ధర్మాలు ఒక భాగం మాత్రమే. అటువంటప్పుడు భిన్న మతాల,భిన్న విశ్వాసాల ప్రజలు కలిసి జీవించేటప్పుడు పరస్పర ఘర్షణలు తలెత్తకుండా చూసుకోవడం ఎలా? ఇందులో పెద్దగా తర్కించ వలసినది ఏమీ లేదు.అందరికీ వర్తించే ధర్మాలను అనుసరిస్తూ,ఆయా సమూహాల ప్రత్యేక ధర్మాలను ఆయా సమూహాలకే పరిమితం చేయడమే మార్గం.

వ్యాస మహాభారతంలో అరణ్యక పర్వం లో ఇలా ఉంది:

“ధర్మమ్ యో బాధతే ధర్మోఽఅ సా ధర్మాః కుధర్మా తత్ అవిరోధి తు యో ధర్మ: సా ధర్మా సత్య విక్రమా”

అంటే అర్థం: వేరొక ధర్మాన్ని ఆటంక పరిచే ఏ ధర్మమూ ధర్మం కాజాలదు. అది దుష్ట ధర్మమే ఔతుంది. సత్యమే ఆయుధంగా నిలచిన ఓ వీరుడా! ఇతర ధర్మాలతో ఘర్షణకు దిగకుండా ఉండేదే సరైన ధర్మం ఔతుంది.

మహాభారతం కాలం కన్నా ముందే ఈ దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ముఖ్యుడు అశోకుడు, అతడు వ్యక్తిగతంగా బౌద్ధ ధర్మాన్ని అనుసరించాడు. కాని బ్రాహ్మణ, శ్రమణక (అంటే బౌద్ధ, జైన మతాలు), అజీవిక మతాలను అన్నింటినీ ఆదరించాడు. అన్నింటికీ రక్షణ కల్పించాడు. ప్రభువుగా ఆయా ధర్మాల్లో జోక్యం చేసుకోలేదు. ఇదీ మన వారసత్వం. ఆధునిక కాలంలో దీనినే లౌకిక విధానం అని అన్నారు.

కాని హిందూత్వవాదులు వాస్తవాలను కలగాపులగం చేసేస్తున్నారు. సనాతనాన్ని, ధర్మాన్ని కలగలిపేశారు.ధర్మాల్లో కేవలం మత ధర్మాన్ని మాత్రమే ధర్మంగా ప్రకటిస్తున్నారు. పైగా వేల సంవత్సరాలనుండీ ఉనికిలో ఉన్న లౌకిక జీవన విధానం అసలు ఈ దేశంలో ఎప్పుడూ లేనే లేదని, ఈ మధ్య విదేశాలనుండి ఎరువు తెచ్చుకున్నదని నోటికెలాగ వస్తే అలా మాట్లాడు తున్నారు. పైగా ఈ దేశాన్ని కేవలం ఒకే మత ధర్మాన్ని పాటించే దేశంగా చేయాలని, అందుకు వీలుగా రాజ్యాంగాన్నే సవరించాలని పట్టుబడుతున్నారు.

మన రాజ్యాంగం ఏమంటుంది? పౌరు లందరికీ మత స్వేచ్ఛను ఇచ్చింది. తమకు నచ్చిన మతాన్ని ఆచరించవచ్చు ప్రచారం చేసుకోవచ్చు. ఐతే అది ఇతరుల విశ్వాసాలను, సమాజపు శాంతి భద్రతలను గాయపరిచేదిగా ఉండకూడదు.

పూర్వకాలంలో నరబలి ఇచ్చే ఆచారం ఉండేది. పొత్తిళ్ళలో ఉండగానే ఆడపిల్లలకు వివాహాలు చేసేవారు. భర్త చనిపోయాక విధవకు కుటుంబ జీవితమే లేకుండా చేసి మూలన కూర్చోబెట్టే వారు. సతీ సహగమనం పాటించేవారు. ఇప్పటికీ దేశంలో అప్పుడప్పుడూ ఈ దుర్మార్గపు పద్ధతులను పాటిస్తున్నట్టు వార్తలు వస్తూనే వున్నాయి. ఇవన్నీ ఇప్పుడు సమాజం దృష్టిలో ఘోరమైన నేరాలు. “కాదు, ఇవి మా సనాతన ధర్మాలు, వీటిని పాటించి తీరుతాం, అడ్డస్తే నరికేస్తాం” అని రంకెలు వేస్తే వాళ్ళు శిక్షార్హులే. అంటే కాలం మారితే ధర్మాల్లో కూడా మార్పులు వస్తాయి. రావాలి కూడా. అది కాల ధర్మం. అలా మార్పులు కేవలం మత ధర్మాల్లో మాత్రమే కాదు, అన్ని రకాల ధర్మాలలోనూ వస్తాయి.

మన రాజ్యాంగం పురుషాధిక్యతను తిరస్కరించింది. లైంగిక వివక్షత ఉండకూడ దని చెప్పింది. కాని పురుషాధిక్యత కొనసాగు తోంది. కుల వ్యవస్థ కూడా అటువంటిదే. పుట్టుకను బట్టి ఎట్టి తేడాలూ ఉండకూడదు. కాని నేటికీ చాలా అసహ్యంగా కుల వివక్షత కొనసాగుతోంది. ఇతరుల విశ్వాసాలను గాయపరిచేలా ప్రవర్తించడమూ శిక్షార్హమే. కాని నేడు అలా గాయపరచడం ప్రధానంగా అధికారంలో

ఉన్నవారే చేస్తున్నారు. అంతకన్నా ఆందోళనకరమైన విషయం ఏమంటే రాజ్యాంగం నిషేధించిన వాటిని రాజ్యాంగ బద్ధం చేసేయాలని, దానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని మోడీ ప్రభుత్వం తాపత్రయ పడుతోంది. కాని ఎక్కడా కుల వివక్షతను చట్టబద్ధం చేస్తామని కాని,పురుషాధిక్యతను చట్టబద్ధం చేస్తామని కాని,హిందువులు తప్ప తక్కినవారికి ఈ దేశంలో ఉనికి లేకుండా చేస్తామని కాని తమ మేనిఫెస్టోలో ప్రకటించగలరా? అలా నేరుగా ప్రకటించలేరు గనుకనే వాటన్నింటికీ బదులుగా ‘సనాతన ధర్మం” అనే పాట ఎత్తుకున్నారు. పోనీ ఆ సనాతన ధర్మాన్నైనా సూటిగా,పూర్తిగా వివరించగలరా? అంటే అదీ లేదు.

మాట్లాడితే వేదభూమి అంటూంటారు. సంఘపరివారం, మరి ఆ వేదాల్లో చెప్పిన ధర్మం. ఏమిటి?

ఋగ్వేదకాలం నాడు సమాజం ఆదిమ సమాజం. స్వంత ఆస్తి లేని సమాజం. ఋగ్వేదంలో హిందూ మతం అన్న పేరే ఎక్కడా ప్రస్తావనకు రాదు. ఈ ఒక్క పాయింటు చాలు నిజానికి, సనాతన ధర్మం అంటే హిందూ మత ధర్మం అన్న అర్థం తీయడం తప్పు అని చెప్ప దానికి. ఆ ఋగ్వేదంలో మానవులు పూజించినవి ప్రధానంగా ప్రకృతి శక్తులు మాత్రమే. అప్పటికి విష్ణువు, శివుడు వగైరా దేవుళ్ళెవరూ లేరు. ( విచిత్రం ఏమంటే ఋగ్వేద కాలానికి దాదాపు 2000 సంవత్సరాల తర్వాత వచ్చిన కృష్ణుడు భగవద్గీతలో మాత్రం తానే

సనాతనుడిని అని తనకు తానే ప్రకటించు కున్నాడు) ఋగ్వేదకాలపు దేవతలలో అందరికన్నా అగ్రస్థానం వరుణుడిది. తర్వాత స్థానం ఇంద్రుడిది. ఈ వరుణుడి బాధ్యత సమాజ ధర్మం అందరూ సక్రమంగా పాటించేలా చూడడం, ఏమిటా కాలపు సమాజ ధర్మం?

వేదకాలపు సమాజ ధర్మం 'ఋతం'. ఋతాన్ని అనుసరించడమే వ్రతం. ఏమిటా ఋతం? ఏ వ్యక్తీ సమాజ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించ కూడదు. అదే సమయంలో సమాజం ప్రతీ వ్యక్తి సంక్షేమాన్నీ కాపాడాలి. అంతేకాక,ప్రకృతి సమతుల్యతను దెబ్బ తీసే విధంగా ఎవరూ వ్యవహరించరాదు. ఇదే ఋతం సారాంశం.

సర్వేపి సుఖినస్సంతు (అందరూ సుఖంగా ఉండాలి)

సర్వే సంతు నిరామయా: (అందరూ ఎటువంటి అనారోగ్యమూ లేకుండా ఉండాలి)

సర్వే భద్రాణి పశ్యంతు (అందరూ శుభములనే చూడాలి)

మాకశ్చిత్ దు:ఖభాగ్భవేత్ (ఏ ఒక్కరూ దుఃఖితులు కాకూడదు)

ఇది ఆదిమకాలపు ఋత ధర్మం. సహనాభవతు ( కలిసి జీవింతుము

గాక)

సహనౌ భునక్తు( కలిసి భుజింతుము గాక)

సహ వీర్యం కరవావహై: (సమిష్టిగా మన శక్తి సామర్థ్యాలను పెంపొందించు కొందుము గాక)

తేజస్వినావధీతమస్తు (అందరమూ జ్ఞానవంతులమగుదుము గాక)

మ విద్విషావహై: (మనలో మనకు పరస్పర ద్వేషములు ఉండకుండుగాక)

ఓం శాంతి: శాంతి: శాంతి: (ప్రపంచం అంతా శాంతి వర్ధిల్లుగాక)

ఈ శాంతి మంత్రం ఆ కాలపు ప్రజల ఆకాంక్షలను వ్యక్తం చేస్తుంది.

ఇజ్రాయిల్ క్రూర దుర్మార్గాలను, మానవ హననాన్ని నిస్సిగ్గుగా బలపరిచే పాలకులకు ఈ మంత్రం ఏమర్థమౌతుంది? గంధం వాసన కొన్ని జీవులకు తెలియదు కదా.

కొందరు నిజాయితీగానే సనాతనత్వం అంటే చాలా గొప్పది అనుకునేవారున్నారు. వాళ్ళైనా, సనాతన కాలపు సమాజంలోని ఋతం ఏమిటో గ్రహిస్తే మంచిది.

కొంత కాలం గడిచాక వ్యవసాయం, పశు పోషణ లతో బాటు చేతి వృత్తులు కూడా బయలుదేరాక సమాజంలో సంపద పెరిగింది. దానిని కొందరు ఆధిపత్య వర్గాలవారు చేజిక్కించుకున్నారు. తమ అధికారాన్ని ఎవరూ సవాలు చేయకుండా ఉండడానికి కొత్త ధర్మాలు తెచ్చారు. అలా అప్పటినుంచీ మనకి అంటుకున్న జాడ్యం కుల వ్యవస్థ, సంపదను వ్యక్తిగత ఆస్థిగా మార్చినప్పుడే స్త్రీలను అణగదొక్కుతూ పురుషాధిక్యత ఆచరణలోకి వచ్చింది. వీటిని మతం సమర్థించింది అని చిత్రించడానికి ఆధిపత్య కులాలవారు ముందుకు తెచ్చినదే మనువాదం. ఆ మనువాదం సమాజంలో అత్యధిక మెజారిటీగా ఉన్న శ్రమజీవులను దారుణంగా అణగదొక్కే ధర్మాన్ని ప్రతిపాదించింది. ఆ ధర్మాన్ని కాపాడడమే రాజు ధర్మం అంది.. ధర్మో రక్షతి రక్షిత: అంటే అర్థం ఏ రాజు ధర్మాన్ని (అంటే మనుధర్మాన్ని) కాపాడతాడో అతడిని ఆ ధర్మం (అంటే మనువాదం) కాపాడుతుంది అని,

కుల వ్యవస్థ ఎటువంటి మార్పులూ చోటు చేసుకోని వ్యవస్థ కాదు. రాను రాను అది విస్తరిస్తూ, కొత్త కులాలను ప్రధానంగా శూద్ర, దళిత కులాలను సృష్టిస్తూ, బ్రాహ్మణాధిపత్యాన్ని పెంచుకుంటూ పోయింది. కుల ధర్మం కాని సమాజ ధర్మం వేరే ఏమీ లేదు. కదా అని అర్జునుడు శ్రీకృష్ణుడిని అడుగుతాడు భగవద్గీతలో, మొదటి ఆధ్యాయం అర్జున విషాదయోగంలో 40వ శ్లోకం నుండి 44వ శ్లోకం దాకా అర్జునుడికి ఒకటే సందేహం. ఇటువంటి మహా భీకర యుద్ధంలో లక్షలాది మంది చనిపోతారు కనుక స్త్రీలు భర్తలు లేకుండా అయిపోతారు. అప్పుడు వర్ణ సంకరం అయిపోతుంది. దానివలన సనాతన ధర్మం నాశనం అయిపోతుంది. ఇదీ అర్జునుడి వాదన. (అర్జునుడి కాలానికి ఋతం ధర్మం కానేకాదు. కులవ్యవస్థే అతడికి సనాతన ధర్మం అయింది.) ఈ వాదన చెప్పి అర్జునుడు యుద్ధం చేయబోనని చెప్పాడు.

మరి దానికి కృష్ణుడేమన్నాడు?

మోక్ష సన్యాసయోగంలో "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామిమా శుచ:"

అర్థం: సర్వ ధర్మాలనూ పరిత్యజించి నన్నే శరణు వేడుకో. అన్ని పాపాలనుండీ నేను నిన్ను విముక్తుడ్ని కావిస్తాను. నీవు శోకింపకు. ఇక్కడ అర్జునుడు చెప్పిన ధర్మం తెగల ఉమ్మడి సామ్రాజ్యాల కాలం నాటిది. ఒకే తెగలోని వారు ఒకరిని ఒకరు చంపుకోరు. అందుకే తన స్వంత తెగకే చెందిన కౌరవులను చంపడానికి అర్జునుడు మొదట అంగీకరించ లేదు. కాని కృష్ణుడు రాజ్యం వీర భోజ్యం అన్న సూత్రం మీద ఆధారపడిన కొత్త సమాజాన్ని నిర్మించడానికి పూనుకున్నాడు. అందుకనే అర్జునుడిని పాత ధర్మం సంగతి మరిచిపోమన్నాడు. కుల వ్యవస్థని సృష్టించిందే తాను అని, దాని సంగతి తనకి వదిలెయ్యమని అర్జునుడికి భరోసా ఇచ్చాడు. తాను చెప్పినదే ధర్మం అని, దానిని అనుసరించి పోవాలని ఆదేశించాడు.

మహా భారత యుద్ధం తర్వాత నుండి బలవంతుడిదే రాజ్యం అన్న కొత్త ధర్మం ఉనికిలోకి వచ్చింది. అంతవరకూ ఉన్నఉమ్మడి తెగల రాజ్యం (ఇందుకు కురు సభ ఉదాహరణ) నాశనం అయింది. వ్యక్తిగత అస్థి ప్రాబల్యం మరింత పెరిగింది.

అంటే స్వయంగా కృష్ణ భగవానుడే అప్పటి వరకూ ఉండిన ధర్మాన్ని మార్చేసి కొత్త ధర్మం పెట్టాడు అని గ్రహించాలి. అటువంటప్పుడు '

మా ధర్మం ఎన్నటికీ మారనిది' అనడం తప్పు కాదా?

తెగల ఉమ్మడి రాజ్యంగా ఉన్నప్పుడు ధర్మం వేరు. యుద్ధంలో రాజ్యాన్ని గెలుచుకుని స్వంత రాజ్యంగా నడిపే వ్యవస్థ ఉన్నప్పుడు ధర్మం వేరు. అదే మాదిరిగా ప్రస్తుత కాలంలో ప్రజలందరికీ ఓటుహక్కు వచ్చి, రాజకీయంగా సమానత్వం వచ్చినప్పుడు కృష్ణుడు చెప్పిన ధర్మం ఎలా పనికొస్తుంది? అందుకే మన పెద్దలందరూ కలిసి రాజ్యాంగాన్ని రాశారు. దానిని ప్రజాస్వామ్య పద్ధతిలో అందరూ ఆమోదించారు. ఇప్పుడు రాజ్యాంగమే మన అందరి ధర్మం. వ్యక్తిగత మత విశ్వాసాల వరకు ఎవరి మత ధర్మాలని వారు(చట్టం ఆమోదించిన పరిధిలో) అమలు చేసుకోవచ్చు. ప్రభుత్వానికి సంబంధించి రాజ్యాంగ ధర్మమే ఆచరణీయం.

ఐతే ఈ విషయాలన్నీ తెలియనందు వలన హిందూత్వ వాదులు, వారి బంట్లు ఈ 'సనాతన' వివాదాన్ని రేవుతున్నారని అనుకుంటే పొరపాటు, ఇది తెలిసి చేస్తున్న రచ్చ, అధికారంలో ఉండి, రాజ్యాంగ విధులను పాటించ వలసివుండి కూడా ఉల్లంఘించి మరీ చేస్తున్న రచ్చ, కారణం ఏమిటి?

విదేశీ స్వదేశీ బడా కార్పొరేట్లకి దేశ సంపదలను దోచిపెడుతూ, వారి అడుగులకు మడుగులొత్తుతూ వుండే ఆర్థిక విధానాలు నేడు దేశంలో అమలౌతున్నాయి. దాని ఫలితంగా సమాజంలో ఆర్థిక అసమానతలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ప్రజల కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయి. పైకి ఎన్ని హామీలు ఇచ్చినా, ఎన్ని రకాల ప్రచారాలు చేసినా, సంక్షేమ మంత్రాలు ఎంతగా వల్లించినా, ప్రజలకు అందే ప్రయోజనాలు తక్కువ, ప్రజలనుండి పిండుకుంటున్నది అంతకన్నా చాలా ఎక్కువ. ఇలా పిండు కుంటున్నదానికి దేశ సహజ వనరులను కూడా కలిపి ఆ కార్పొరేట్లకు సమర్పించు కుంటున్నారు పాలకులు. ఆ సమర్పణను ఒక పార్టీ కంటే మరొక పార్టీ బాగా చేయగలదంటూ పోటీలు పడుతున్నారు. ఐతే ఈ నాటకం ప్రజానీకానికి అర్థం కాకూడదు కనుక రకరకాల నినాదాలను వల్లిస్తూ తమకి బాకాలుగా ఉండే మీడియా ద్వారా ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ప్రజలు ఎల్లకాలమూ మోసపోరు. అందుకే ప్రజలను మతం పేరుతో చీల్చి అందులో మైనారిటీలుగా ఉన్నవారిని మెజారిటీ ప్రజలకు శత్రువులుగా చిత్రించి ద్వేషాన్ని రగిల్చే పనిలో ఉన్నారు. అలా ద్వేషభావం ప్రబలితే ప్రజల దృష్టి పక్కకు పోతుంది. అప్పుడు తను కార్పొరేట్ల సేవను సులువుగా కొనసాగించ వచ్చు. మరికొన్ని భారాలను ప్రజలమీద మోపవచ్చు. ఇచ్చిన హామీలను కూడా ఎగగొట్టవచ్చు. ఇది రాజకీయమే తప్ప సనాతన ధర్మం ఎంత మాత్రమూ కాదు, మతభక్తి కాదు. నిజానికి ఇది ధర్మం అసలే కాదు. పెద్ద ద్రోహం.

మత విశ్వాసాలు మార్పు లేకుండా స్థిరంగా ఉండి పోయేవి కావు. సమాజమూ మారుతూనే వుంటుంది. కాలానుగుణంగా ధర్మమూ మారుతుంది. కాని కొన్ని కాలం చెల్లిన ఆచారాలు, నమ్మకాలు,పద్ధతులు సమాజంలో కొనసాగుతూ సమాజ పురోగమనానికి ఆటంకంగా ఉంటాయి. అలా భారతీయ సమాజాన్ని ముందుకు సాగనివ్వకుండా ఆటంకంగా ఉన్న పాత దురాచారాలకు, మూఢ విశ్వాసాలకు, వివక్షతకు, పురుషాధిక్యతకు వ్యతిరేకంగా నిలబడి సంస్కరణోద్యమాలను నడిపారు గనుకనే వివేకానందుడు, రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, నారాయణ గురు, పోతులూరి వీరబ్రహ్మం, కందుకూరి వంటి వారు నేటికీ దేశ గౌరవాన్ని పొందుతున్నారు. అదే కోవలో నడిచిన గురజాడ, జ్యోతిబాపూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, కుసుమధర్మన్న, భాగ్యరెడ్డి వర్మ, పెరియార్ రామస్వామి, నేటికీ మనకి పూజ్యులుగా ఉన్నారు. ఐతే గడిచిన అయిదారు దశాబ్దాల కాలంలో ఈ వైతాళికుల కృషిని కొనసాగించే కర్తవ్యాన్ని మన దేశం విస్మరించింది. అభ్యుదయ భావాల చైతన్యం వెనుకపట్టు పట్టడంతో తిరోగమన, సంకుచిత విద్వేష భావాలది పైచేయి అయింది. ఇప్పుడు జరుగుతున్న 'సనాతన' చర్చ ఆ క్రమంలోనే ముందు కొచ్చింది. ఈ చర్చలో అభ్యుదయవాదులు కూడా చురుకుగానే పాల్గొంటున్నారు. ఇది మంచి పరిణామం. అయితే ఇది మాత్రమే చాలదు. విద్వేష రాజకీయాలను వెనక్కి కొట్టాలంటే అభ్యుదయ సంస్కృతిని ముందుకు తేవాలి. కుల వ్యవస్థ నిర్మూలనకు, పురుషాధిక్యత అంతానికి కొత్త ఊపుతో కృషి మొదలు కావాలి. లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద భావాలను పెద్దఎత్తున ప్రచారం చేయాలి. ఈ దేశాన్ని ప్రేమించేవారి ప్రధాన కర్తవ్యం ఇదే.

**వ్యాసకర్త ప్రజాశక్తి దినపత్రిక పూర్వ సంపాదకులు**

---

David Suzuki is Canada's famous scientist and environmental activist. On Canadian Broadcasting Corporation he started 'Suzuki on Science', hosted 'The Nature of Things' from 1979 to 2023, TV show 'Science Magazine' and the Radio series 'Quirks and Quarks'. Trained as a geneticist served as lecturer and researcher. For 1985 TV special 'A Planet for the Taking' he won UN environmental award. In 1990 he founded David Suzuki Foundation aimed at environmental solutions. In 2009 Suzuki was awarded the Right Livelihood Award, alternative Nobel Prize.



# శృంగారం కోసం ఉద్యోగులకు 36 గంటల సెలవు

జపాన్‌లో జననాల రేటు తగ్గిపోతుండటం వల్ల అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జంటలు శృంగారంలో పాల్గొనడానికి వీలుగా వారానికి 36 గంటల సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. పిల్లల్ని కనడం కోసం ఉద్యోగులకు ప్రత్యేకంగా ఈ సెలవులు ఇవ్వనున్నారు. జనన రేటు తగ్గడంపై కేవలం సమయం మాత్రమే కాదు ఖర్చు, కల్చర్, మారుతున్న ప్రాధాన్యతలు ప్రభావం చూపుతున్నాయి. చాలామంది యువకుల ఆర్థిక అస్థిరత, పిల్లల సంరక్షణ మద్దతు లేకపోవడం, వర్కింగ్ టార్గెట్స్ డిమాండ్ చేయడం... తల్లిదండ్రులుగా మారేందుకు భయపడి అసలు ఆ ఆలోచన చేయకపోవడం తదితర కారణాలు ఉన్నాయి. కాగా నాలుగు రోజుల పనిభారం ప్రజలకు ఎక్కువ విశ్రాంతి ఇస్తే ఎంతో కొంత సహాయపడవచ్చు.. కపుల్స్ ప్రైవసీగా ఉండేందుకు, శృంగారంలో పాల్గొనేందుకు సమయం అధికంగా ఉండొచ్చని ఈ ఫోర్ డే వర్కింగ్ రూల్ తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. జపాన్ దశాబ్దాలుగా తగ్గుతున్న జనాభా రేటుతో పోరాడుతోంది. ఇప్పటికే తొమ్మిది మిలియన్ ఇండ్లు జనం లేక ఖాళీ అయిపోగా.. బర్త్ రేట్ పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే టోక్యో వారానికి నాలుగు రోజుల వర్కింగ్ డేస్ ఇంటర్‌డ్యూజ్ చేసింది. మిగతా రోజుల్లో పిల్లల్ని కనేందుకు సమయం కేటాయిస్తారని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది.

**French Impressionist painter, leader Berthe Marie Pauline Morisot born in Bourges, Cher, France on 14.1.1841**

Impressionism was a radical art movement began in the late 1800s among French artists. Its aim was to portray accurately visual impressions by painting scenes and subjects on the spot. Morisot was best known for paintings of everyday life, women and children and for soft brush strokes and use of colour and light. She joined Impressionist Movement in 1874. Morisot was very successful. Her paintings were sold well at auctions. She was one of the three great ladies of Impressionism. Morisot died of Pneumonia at 54 on 2.3.1895

**Pamphlet showing prizes of the World's First National lottery in England drawn by Queen Elizabeth I on 11.1.1569.**

Queen Elizabeth I wanted cash to run the govt, develop infrastructure and war. Advisers told taxation would be unpopular. The cost of the ticket was hefty to include only the rich. The prizes were 200 to 5,000 pound sterlings, silver and tapestries with 4 lakh lots. It was advertised throughout the country. Syndicates were formed to make the poor participate. Queen drew the lottery on 11.1.1569. In the lottery criminals were offered immunity. Some became rich. But the world inculcated Lottery Culture. China Wall, Sydney Opera House were built by lottery money. In US religion objected to this gambling. But was overcome in 1655 by offering to sell bibles. Rulers must discourage all lotteries.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు - పోలీసు యంత్రాంగం స్వాతంత్రత



సోషల్ మీడియాలో అనుచిత పోష్టులు పెట్టారని నిన్న దాచేపల్లి పోలీసులు పాలేటి క్రిష్ణవేణి అనే మహిళను అరష్టు చేశారు అనతరం రాత్రి సమయానికి కొర్టులో ప్రవేశపెట్టగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. పోలీసు వారు వైసిపి కార్యకర్తలను పోలీసు స్టేషంకు రానివ్వకుండా గేటుకు బేడీలు వేయటం దీనికి పరాకాష్ట .చాలా కాలంగా ఇలాంటి ఘటనలు (వంశీ, వర్రా, కిరణ్, శ్రీ రెడ్డి, బోరుగడ్డ, పోసాని వంటివి) రాష్ట్రంలో జరగటం సాధారణం అయ్యింది . ఇలా మీడియాలో సంచలనంగా నిలిచే పాలేటి క్రిష్ణవేణి లాంటి కేసులు 1 శాతం ఉంటే నిత్యం అనధికారికంగా పోలీసు స్టేషన్ కు పిలిచి వార్నింగ్ లు ఇచ్చే కేసులు 99 శాతం ఉంటాయి.

పాలక వర్గ పార్టీ లోని చాలా మంది కార్యకర్తలు ప్రత్యర్ధి పార్టీలను భూతులు తిట్టటమో లేక వ్యక్తిగత విషయాలపై ట్రోల్సు చేయటమే రాజకీయాలు అనుకునే స్థాయికి దిగజారారు , అలా చేసే వారిని ఆ పార్టీల నాయకత్వాలు మందలించకపోగా ఇంకా ప్రోత్సహిస్తున్నాయి. ఇప్పుడు అనుచత వ్యాఖ్యలు చేసిన వారిని చట్టపరంగా అరష్టు చేస్తే తప్పేమిటి అని చెప్పే అధికార పార్టీ వారే ఇలాంటి వ్యాఖ్యలు అనేకం చేసి ఉంటారు, ఇంకా చేస్తునే ఉన్నారు. వాక్ స్వాతంత్రం , ప్రజ్యాస్వామ్యం , చట్టాలు,వ్యక్తిగత స్వేచ్ఛ అని ఇప్పుడు మాట్లాడే ప్రతిపక్షం వారే అధికారంలో ఉన్నప్పుడు అనేకమంది పై కేసులు పెట్టించారు లేదా పోలీసుల ద్వారా హెచ్చరికలు/హింస చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

రాజకీయ అత్యుత్సాహంతో బలవుతున్న సామాన్యులు

చాలా మంది ఈ పార్టీల కార్యకర్తలు తమ అధినాయుకత్వం మీద ఉన్న అతి అభిమానంతో ఇలాంటి సోషల్ మీడియా ట్రోల్సు లేదా అనుచిత పోష్టలు పెడుతున్నారు, అధికారం పోయాక లేదా ప్రతిపక్షం లో ఉన్నవారు బలవుతున్నారు. సమాన్య కార్యకర్తలకు వీరి పార్టీలు చేసే న్యాయ సాయం కూడా తక్కువే మహా అయితే తరవాత పిలిచి మనం అధికారం లోకి తొందరలో వస్తున్నాం అప్పుడు నీకు మేలు చేస్తా అనే హామీ తప్పితే వీరికి లభిచే భరోసా ఏమి లేదు. రాష్ట్రంలోని ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా తన కార్యకర్తలకు రాజకీయ విజ్ఞానం కలిగించటానికి చేసే ప్రయత్నాలు సూన్యం , కేవలం సోషల్ మీడియా రాష్ట్ర సెంటర్ ఒకటి పెట్టుకోని దాని నుండి కింది కార్యకర్తలకు ఇలాంటి అనుచిత పోస్టులు, మెసేజీలు పంపటం చేస్తుంది, అది చూసిన కొంది కార్యకర్తలు గుడ్డి అభిమానం, ప్రత్యర్ధి పార్టీ లేదా వ్యక్తి మీద వ్యతిరేకతతో సోషల్ మీడియాలో షేర్లు లేదా పోస్టులు చేసి బలి అవుతున్నారు . అసలు ఈ పని చేయించే వారంతా పెద్ద పెద్ద లాయర్లు పెట్టుకోని తమ దాకా వస్తే మందస్తు బెయిల్లు వంటివి పొందుతున్నారు. చాలా సందర్భాలలో బలవుతుంది బలహీనమైన కింది స్థాయి కార్యకర్తలే అనేది తెలుస్తుంది.

స్వాంత్రత కోల్పోయిన పోలీసు వ్యవస్థ

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ తోకగా లేక వారి కార్యకర్ధలుగా మారినట్టుగా

చాలామందికి అనుమానం కలుగుతుంది . ఎందుకంటే ఆ మండల , నియోజకవర్గ పరిధిలో పాలక పార్టీ నాయకుల ఆజ్ఞ లేకుండా కేసులు నమోదు కూడా చేయటం లేదు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారని ఎవరైనా పాలక పార్టీ నాయకుడు పోలీసు వారికి చెప్తే వారు చట్టాలకు లోబడి పని చేయకుండా పెట్టిన వారిని పిలిపించి బెదిరించటమో లేక కొట్టటమో చేస్తున్నారు తప్పితే ఎక్కడా కూడా చట్టపరంగా నడుచుకోవటం లేదు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఎప్పుడో సంవత్సరాల క్రితం పెట్టిన వాటి మీద ఇప్పుడు కేసులు నమోదు చేసి రిమాండ్లకు పంపుతున్నారు, కోర్టులు ఎందుకు ఇలా చేస్తున్నారు అని మండి పడుతున్నా అవి ఆగటం లేదు. ఇవన్నీ చూస్తే కేవలం రాజకీయ వేధింపులు తప్పితే ఇంకోలా కనపడటం లేదు.

పరువునష్టం దావా అంటే?

పరువునష్టం దావా ఐపిసి 499, 500 అంటే సమాజంలో ఒక వ్యక్తి యొక్క పరువు,గౌరవ మర్యాదలకు నష్టం వాటిల్లే విధంగా మాట్లాడం లేదా లిఖిత పూర్వంగ పేపర్, పామ్ఫ్లెట్ రూపంలో ప్రచురించడం లేదా సైగల రూపంలో లేదా వీడియోలలో చేసినట్టు అయితే పరువు నష్టం దావా వేయొచ్చు.

ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి భారతీయునికి సమాజంలో గౌవరవంగా, మర్యాదగా జీవించే హక్కు ఉంది దాన్ని హరించే హక్కు ఎవరికి లేదు ఒక వేళ అలా చేస్తే మనం పరువునష్టం దావా వేసి నష్టపరిహారం రూపంలో డబ్బు అడగచ్చు లేదా ఆర్టికల్ 499, 500 ప్రకారం 1 లేదా 2 సంవత్సరాల శిక్ష లేదా జరిమానా లేదా రెండు పడే అవకాశం ఉంది.

మరింత క్లుప్తంగా చెప్పాలంటే ఉదాహరణకు ఒక రాజకీయ నాయకుడు ఎదో ఒక స్కాం చేసి సాక్ష్య ఆధారాలతో దొరికి కోర్టులో నిరూపీతం అయి శిక్ష పడింది శిక్ష అయిపోయిన తరువాత మళ్ళీ ఎలక్షన్లో నిలపడ్డాడు అప్పుడు ఎవరో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో నువు లంచ గోండివి, స్కామ్స్ చేస్తావ్ ప్రజల సొమ్ము తింటావ్ అని కామెంట్ చేస్తాడు.ఆ కామెంట్ ఆ రాజకీయ నాయకుడు చూసి తన పలుకుబడితో పోలీస్ వారితో పరువు నష్టం దావా వేసి అరెస్ట్ చేపిస్తే అప్పుడు పరువునష్టం దావా అనేది పనిచేయొదు ఎందుకు అంటే అతను మాట్లాడింది నిజం సాక్ష్యం ఆధారాలు ఉన్నాయి కాబట్టి అదే ఎ సాక్ష్యం ఆధారం లేకుండా ఆరోపణ చేస్తే పరువు నష్టం దావా వర్తిస్తుంది.

చట్ట ప్రకారం అనుచిత వ్యాఖ్యలు అనేవి వ్యక్తులకు, సంస్థలకు పరును నష్టం కలిగితే పనిషబుల్ (సివిల్ కేసు) గా చూస్తాయి అలాగే ఇది బెయిలబుల్ కేసు అవుతుంది. అలాగే హింసకు కారణం అయినా లేక సమాజంలో అనిస్చితి కి కారణం అయ్యే వ్యాఖ్యలు వంటివి క్రిమినల్ ఎఫెన్సుగా చూడబడతాయి కానీ రాష్ట్రంలో పోలీసులు నమోదు చేస్తున్న అన్ని కేసులు నాన్ బెయిలబుల్ గా నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపిస్తున్నారు అవి కోర్టుల్లో నిలవటంలేదు కానీ నిందితులను వేధించటానికి మాత్రం పనికొస్తున్నాయి.

ఇదే దీర్ఘకాలం కొనసాగితే చట్టాలు వ్యవస్థల మీద సమాన్యులులకు ఇప్పటికే సన్నగిల్లిన నమ్మకం పూర్తిగా పోయి అరాచకం పూర్తిస్థాయిలో రాజ్యమేలుతుంది , ఒక పద్దతిగా ఈ అరాచకాలను వెనక్కునెడితే తప్ప వ్యవస్థలను కాపాడుకోలేము.

ఆంజనేయ రాజు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (%ఢ్ఖీ×%) పల్నాడు జిల్లా కార్యదర్శి (ది వైర్ సౌజన్యంతో



# ఏలూరు సాక్షి కార్యాలయంపై దాడి

ఏలూరులోని సాక్షి జిల్లా కార్యాలయం పై తెలుగుదేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు తెలుగుదేశం కార్యకర్తలు ఏప్రిల్ 22వ తేదీ దాడులు చేశారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సాక్షి కార్యాలయం కింద ఉండగా ఆయన అనుచరులు కార్యాలయంలోకి చొరబడి కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. సాక్షి ప్రతినిధులు వచ్చి క్షమాపణలు చెప్పాలని లేకుంటే అంతు తేలుస్తామంటూ రెచ్చిపోయారు. ఆరోజు ఉదయం వచ్చిన వారంతా మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యాలయం వద్ద గందరగోళం సృష్టించారు. సమాచారం అందుకున్న ఏలూరు 3వ టౌన్ పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు విఫలయత్నం చేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సి ఐ, ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది సాక్షి కార్యాలయానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

అసలు ఏం జరిగిందంటే...

మంగళగిరిలోని టిడిపి కార్యాలయానికి ఏప్రిల్ 21వ తేదీన దాసరి బాబురావు తన భార్యతో కలిసి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆ విషయాన్ని 'ఎన్టీఆర్ సాక్షిగా చింతమనేని బాధితుల వత్తతర్పణం' శీర్షికతో ఆ ఘటనను సాక్షి ప్రచురించింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే చింతమనేని మరుసటి రోజు ఉదయం వందమందికి పైగా అనుచరులతో సాక్షి కార్యాలయానికి చేరుకొని హడావిడి చేశారు. చింతమనేని కార్యాలయం కిందే ఉండి 'వార్త రాసిన వారిని పిలుచుకురండి' అంటూ అనుచరులను పురమాయించారు. దీంతో కార్యాలయంలో ఉన్న విలేకరి రాజు వెళ్లి ఎమ్మెల్యేతో మాట్లాడే ప్రయత్నం చేస్తుండగా చింతమనేని అనుచరులు కార్యాలయంలో చొరబడి కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు.

సాక్షి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ సాక్షి మీడియా తనకు క్షమాపణలు చెప్పాలని తాను సంతృప్తి చెందకపోతే సాక్షి పత్రికను బయటకు రానివ్వబోనని పత్రిక ప్రతులను తాడేపల్లిగూడెం యూనిట్ కార్యాలయం దాటనివ్వనని హెచ్చరించారు సాక్షి టీవీని రోడ్లపై తిరగనివ్వనని ఖబర్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. బాధితుడు బాబురావును తాను అసలు చూడనేలేదని దుబాయిస్తూనే మరోవైపు బాధితుడికి న్యాయం చేసేందుకు మాట్లాడాను అంటూ వివరాలన్నీ స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని బయట పెట్టడం గమనార్హం. ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా నెల రోజుల్లోనే రెండు వేల లారీల గ్రావెల్‌ను చేరవేయడంపై దాసరి బాబురావు, అతని భార్య నాగలక్ష్మి ప్రశ్నించగా టిడిపి నాయకులు దౌర్జన్యానికి పాల్పడడం నిజం కాదా అంటూ పలువురు నిలదీస్తున్నారు. తెలుగుదేశం నాయకులతో రాజీ చేసుకోవాలని లేకుంటే అంతు చూస్తానని చింతమనేని ప్రభాకర్ నుంచి బాబురావుకు బెదిరింపులు రావడం వాస్తవం కాకుంటే ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాల్సింది పోయి సాక్షి కార్యాలయం పై దాడులు చేయడం సరికాదంటూ పలువురు విమర్శిస్తున్నారు. దాడి విషయం తెలిసి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సాక్షి కార్యాలయానికి వచ్చారు. తన నియోజకవర్గ పరిధిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అరాచకం చేస్తే తనకు అపవాదు వస్తుందన్న ఆందోళనతో ఆయన చింతమనేనితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. సాక్షి ప్రతినిధితో ఫోన్లో మాట్లాడి ఈ వివాదానికి ముగింపు పలికేలా మాట్లాడతానని హామీ ఇచ్చారు.

సాక్షికి జర్నలిస్టుల సంఘీభావం

సాక్షి దినపత్రిక ఏలూరు కార్యాలయంపై జరిగిన దాడిని రాష్ట్రంలోని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. వార్త ప్రచురణలో పొరపాట్లు, లోపాలు ఉంటే వాటిని సవరించుకునేందుకు అనేక మార్గాలున్నాయని, వాటిపై నమ్మకం లేకుంటే న్యాయవ్యవస్థను ఆశ్రయించవచ్చని, అందుకు భిన్నంగా దినపత్రికల కార్యాలయాలపై దాడులకు తెగబడడం, సామాగ్రిని ధ్వంసం చేయడం, అవసరమైన వ్యక్తులపై దాడులకు కూడా సిద్ధమనే అభిప్రాయం కలిగేలా వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ కక్షలు, కార్పణ్యాలను జర్నలిస్టులపై చూపించి వారికి రాజకీయాలను ఆపాదించడం ఎంతవరకు సబబనే అభిప్రాయం జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నది.

# సాక్షి కార్యాలయంపై దాడికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఖండన

జిల్లా కేంద్రం ఏలూరులోని ప్రముఖ దిన పత్రిక "సాక్షి "కార్యాలయం పై జరిగిన దాడి ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూ జె ఎఫ్) ఏలూరు జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సంఘటనపై పోలీస్ శాఖ తగు విచారణ జరిపి నిజ నిజాలను వెలికి తీయాలని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ విధంగా మీడియాను చెప్పు చేతల్లో పెట్టుకోవాలని తమ ఇస్టాను సారం వ్యవస్థను తమ గుప్పెట్లోకి తెచ్చు కునే ఆలోచన మానుకోవాలని కోరింది. ఈ మేరకు ఏలూరు జిల్లా ఏపీడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడి జబీర్, కార్యదర్శి వై వి హరీష్, రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు, రాష్ట్ర కార్య వర్గసభ్యుడు టి. శ్రీనివాసరావు,సీనియర్ నాయకుడు కె. బాలసౌరి, జిల్లా కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో ఖండించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏప్రిల్ 22న ఏలూరులోని సాక్షి పత్రిక కార్యాలయం వద్ద హల్ చల్ చేయటం ఈ సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యే అనుచరగణంలో కొంతమంది సాక్షి కార్యాలయంలోకి దూసుకు వెళ్లి కంప్యూటర్‌ను ధ్వంసం చేసినట్లు వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, అందుకు కారణమైన వారిని శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోరింది. సమస్య ఏదైనా ఉంటే చట్ట ప్రకారం వెళ్లాలని, అంతేగాని చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోకూడదని కమిటీ ఖండించింది.

---



# కుప్పం నియోజకవర్గ ఎపిడబ్ల్యుజెఎఫ్ కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుప్పం నియోజకవర్గ సమావేశం, ఎన్నికలు ఏప్రిల్ 16న కుప్పంలో జరిగాయి. జిల్లా కమిటీ నేతృత్వంలో సమావేశం విజయవంతమైంది. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ద్వారా ప్రతి విలేకరికి సంక్షేమం కొరకు అన్ని విధాల యూనియన్ కృషి చేస్తుందని అదేవిధంగా, సేవ్ జర్నలిస్ట్, ప్రొటెక్ట్ జర్నలిస్ట్ అనే నినాదంతో పనిచేస్తుందని వారు తెలిపారు. ఈనెల 22వ తేదీ చిత్తూరు జిల్లాలో నాలుగవ మహాసభలు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కావున ప్రతి ఒక్కరు పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు, అధ్యక్షునిగా సత్యనారాయణ, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం (ప్రజాశక్తి) వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, లెనిన్, గోపి సహాయ కార్యదర్శులుగా శంకర్ మోహన్, రామచంద్ర, కలీం, కోశాధికారి గా శివ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి సలీం భాష, ఎపిబిజెఎ అధ్యక్షులు చల్లా జయచంద్ర, రాష్ట్ర నాయకులు జయరాజ్, కార్యనిర్వాహక సభ్యులు మునిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథ రెడ్డి, హిదాయతుల్లా, నరేంద్ర జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవికుమార్ జిల్లా సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.




సాక్షి దినపత్రిక ఏలూరు కార్యాలయంపై దెందులూరు ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసి కంప్యూటర్, ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ చిత్తూరులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమం. అనంతరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఫెడరేషన్ జిల్లా ప్రతినిధివర్గం, వారితో పాటుగా ఎపిబిజెఎ జిల్లా నాయకులు






# గుంటూరులో ఎపిబిజెఎ చలివేంద్రం

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ట్రావెల్స్ బంగ్లా సమీపంలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తున్న తీరును అభినందించారు. గుంటూరు జిల్లా పాత్రికేయులకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. వేసకాలంలో ఎండలో ప్రయాణం చేస్తున్న ప్రజలకు దప్పిక తీరుస్తున్నారు. మీరు చేపట్టిన ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఇటువంటి మంచికార్యాలు చూస్తూ స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలన్నది ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కనపర్తి రత్నాకర్, కార్యదర్శి పట్నాల సాయి కుమార్,



నాయకులు అచ్యుత సాంబశివరావు, ఎస్ఎస్ జహీర్ లతో పాటు ఎపిబిజెఎ గుంటూరు జిల్లా అధ్యక్షుడు బోస్క సువర్ణ బాబు, కార్యదర్శి కె. శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి బ్రహ్మం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి, లీగల్ అడ్వైజర్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

---

**Carrie Chapman Catt US' Women's Suffrage Leader and founder of League of Women Voters was born on 9.1.1859.**



Carrie Chapman Catt, born Carrie Clinton Lane on 9.1.1859 in Ripon, Wisconsin, US, was a leader of the Women's Suffrage Movement in US. She secured women's right to vote. Catt worked to pay her college fees. At Iowa agricultural college she challenged the rule that allowed only men to speak in the literary society. Catt was a school superintendent. In 1890 she married George Catt. He supported the family financially to enable Carrie to fight for women's rights. As President of National American Women Suffrage Association she fought for women's suffrage nationwide. Catt worked for women's rights internationally and focused on peace efforts also. She died of heart attack at 88 on 9.3.1947.



# సంక్షేమమే ధ్యేయంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ నిరంతర కృషి

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశం మార్చి 26వ తేదీ పాడేరు కాఫీ బోర్డ్ హౌస్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత అత్యంత కీలకమైనదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు వైద్యం, బీమా సదుపాయాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం చూపడం తగదన్నారు. అలాగే , జర్నలిస్టులకు చిరకాల కలగా ఉన్న సొంతింటిని ఈ ప్రభుత్వమైనా సాకారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ నిరంతర కృషి వల్లే గత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జీవో ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని అయన అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు/ఇళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. అక్రిడేషన్ కమిటీలో యూనియన్లకు స్థానం కల్పించాలని ఇప్పటికే సమాచార శాఖ అధికారులను కోరామని ఆయన తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ ఎల్లప్పుడూ పనిచేస్తోందన్నారు.

ఈ సమావేశంలో అల్లూరి జిల్లా ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ కమిటీలకు నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా పి.డి. చక్రవర్తి(పాడేరు) కార్యదర్శిగా షేక్ రెహమాన్ తుల్లా (అరకు) ఎపిబిజెఎ జిల్లా అధ్యక్షుడుగా రాజవొమ్మంగి పాత్రికేయుడు శ్రీను బాబు, కార్యదర్శి గా ఏ. రాజారావు(పాడేరు) తో పాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ**

ఎపిడబ్ల్యుజెఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా పి.డి.చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా కొర్రా కృష్ణారావు(విశాలాంధ్ర), డి.సత్యనారాయణ (కొయ్యూరు), సిహెచ్.సుబ్బారావు(అడ్డతీగల),



**జిల్లా అధ్యక్షులు**
**పి.డి.చక్రవర్తి**



**జిల్లా కార్యదర్శి**
**షేక్ రహీమ్‌తుల్లా**



**ఎపిబిజెఎ జిల్లా అధ్యక్షులు**
**ఇ. శ్రీను**



**ఎపిబిజెఎ జిల్లా కార్యదర్శి**
**ఎ.రాజారావు**




శెట్టి సంజీవరావు(అరకు), కార్యదర్శిగా షేక్ రహీమ్‌తుల్లా (అరకు), సహాయ కార్యదర్శులుగా డి.రామచంద్రరావు(పాడేరు), టి.వీర్రాజు(రాజవొమ్మంగి), పి.దేముడుబాబు(పాడేరు), వడ్డాది శ్రీను(జి.మాడుగుల), కోశాధికారిగా టి.సునీల్ కుమార్(పాడేరు) కార్యవర్గ సభ్యులుగా కె.రమణ (జాన్), జల్లి శ్రీరామ్, షేక్ అమీర్, డి.ఈశ్వరరావు, లకే ఉదయ్ కుమార్ (పండు) ఎన్నికయ్యారు.

**ఏపిబిజెఏ జిల్లా కమిటీ**

ఏపిబిజెఏ అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు: ఇ.శ్రీను (రాజవొమ్మంగి), ఉపాధ్యక్షులు: పి.వెంకటరాజు (సాక్షి), మద్ది వెంకటరమణ (ఎన్ఐ) అరకువాలీ, కార్యదర్శిగా ఎ.రాజారావు (పాడేరు), సహాయ కార్యదర్శి: మత్స్యలింగం (10టివి), కనకరాజు (సివిఆర్), కోశాధికారిగా మిన్నా నాయక్ (ఆర్‌టివి), కార్యవర్గ సభ్యులుగా బిఎస్ఎస్ఎం పవన్ కుమార్ (99టివి), భాస్కర్ (ఐ న్యూస్) ఎన్నికయ్యారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధి మీడియా

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని శాసనమండలి మాజీ సభ్యులు డీవీ సూర్య నారాయణ రాజు అన్నారు. కోటవురట్ల మండలం, ఎంపీడీవో కార్యాలయంలో ఏప్రిల్ 13 ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టులకు తగు న్యాయం జరగడం లేదని అన్నారు. జెడ్పీటీసీ ఉమా దేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. కోటవురట్ల మండల నాయకులు పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై స్పందించడం అభినందనీయమని అన్నారు. నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎం. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జానకి శ్రీను, మండల వైసీపీ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సీత బాబు (దత్తుడు), జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్, కార్యదర్శి ఖాదర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎస్.కె. బాషా, కార్యదర్శి ఎం. మల్లేశ్వరరావు, విశాఖ జిల్లా ఏపిబిజెఏ అధ్యక్షులు ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వై. నాగు, జగన్ తదితరులు పాల్గొన్నారు.




# గుంటూరు ఎపిబిజెఎ కమిటీ ఎన్నిక

గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికయింది. ఈ నూతన కమిటీ సమావేశానికి ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి. ఆంజనేయులు, ఎపిబిజెఎ ప్రధానకార్యదర్శి వీసం శ్రీనివాసరావు, ఫెడరేషన్ నాయకులు ఎ.కొండబాబు హాజరయ్యారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు రత్నాకర్, కార్యదర్శి పి. సాయికుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ నూతన మీడియా కమిటీ గుంటూరు జిల్లా అధ్యక్ష బోస్క సువర్ణ బాబు, కార్యదర్శి కేశంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి గాజుల బ్రహ్మం, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రెటరీగా జీవై సాయికృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా పోనుగుబాటి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పీర్, లింగినేని అవినాష్,లీగల్ అడ్వైజర్ గా మోపర్తి సువర్ణ రాజు లతో పాటు పలువురు ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతు జర్నలిస్టులకు ఏదైనా సమస్య వస్తే యూనియన్‌లకు అతీతంగా అందరికి ఖచ్చితంగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. రాబోయే రోజుల్లో యూనియన్‌ను మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల ఐక్యత చాటాలని వారు ఆశాభావం





వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్, ఇళ్ళస్థలాల సమస్యతో పాటు పలుచోట్ల జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం చేయాల్సి ఉందని చెప్పారు. ఫెడరేషన్, బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు సంఘాల ప్రతిష్టను పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఎన్నికయిన కమిటీకి రాష్ట్ర బాధ్యులు అభినందనలు తెలియజేశారు. బాధ్యతగా పనిచేసి సంఘ గౌరవాన్ని మరింతగా పెంచాలని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అనుక్షణం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కప్పు కాఫీ కొట్టు.. ఉద్యమస్ఫూర్తి రగిలేట్టు!

**సహకార రంగంలో అద్భుతం..'ఇండియన్ కాఫీ హౌస్'**

**కార్మికుల స్వీయ నిర్వహణకు, స్వాతంత్ర్యానికి ప్రతీక**

**దేశమంతటా నగరాలు, పట్టణాల్లో 500 శాఖలు**

**ప్రపంచ అత్యుత్తమ కో-ఆప్‌లలో ఒకటి**



కృష్ణ కానూరి

కప్పు కాఫీ కొట్టు. ఎడతెగని ఆలోచనలకో రూపం రాకపోతే ఒట్టు. భూలోకామృతం ఈ ద్రవం. ఏ రాష్ట్రమేగినా, ఎందుకాలిడినా కమ్మని స్వాగతం లభించేది కప్పు కాఫీతోనే కదా. మెదళ్లను మథించి, కొంగ్రొత్త ఆలోచనలకు పురుళ్లుపోసే కాఫీ చుట్టూ కూడా 'సహకారం' వుంది. దానిని ఉత్పత్తి చేసే కార్మికులు యజమానులై నడిపిస్తున్నవే 'ఇండియన్ కాఫీ హౌస్'లు! భారతీయ సహకార కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఇండియన్ కాఫీ హౌస్ (ఐసిహెచ్)... 'కార్మిక సార్వభౌమాధికారం, పనిలో సమానత్వం' అనే సోషలిస్ట్ మౌలిక సూత్రాన్ని ప్రతిఫలించే సహకార సంఘం. ప్రజాస్వామ్య భాగస్వామ్య సంస్కృతిని ఎలా సృష్టించాలనే ప్రశ్నకు సరైన సమాధానంగా నిలిచిన సంస్థ. కఠిన ఆర్థిక ఆంక్షలు, అవరోధాల మధ్య సైతం స్ఫూర్తిదాయక విధానాలతో ఐదు దశాబ్దాలకు పైబడి విజయవంతంగా నడుస్తూ, అగ్రగామిగా నిలిచిన సహకార సంఘం. దీని వ్యవస్థాపకుడు సుప్రసిద్ధ కార్మిక నేత, 'ఏకేజీ' అంటూ కమ్యూనిస్టులు ప్రేమగా పిలుచుకునే ఏకే గోపాలన్. ఇంతటి ఘనమైన చరిత్ర కలిగిన 'ఇండియన్ కాఫీ హౌస్' పూర్వాపరాలపై 'సహకారభూమి' ప్రత్యేక కథనం..

ఇండియన్ కాఫీ హౌస్ (ఐసిహెచ్) భారతదేశంలోని రెస్టారెంట్ చైన్. కార్మికులే దీని యజమానులు. కార్మికుల సహకార సంఘాల సమాఖ్య దేశవ్యాప్తంగా ఐసిహెచ్ శాఖలను నిర్వహిస్తోంది. పాల ఉత్పాదక సంస్థ అమూల్ తర్వాత దేశంలోని అతిపెద్ద సహకార సంఘమిది. ఇండియన్ కాఫీ హౌస్ అత్యంత ప్రజాదరణ పొందిన విశ్వసనీయ రిటైల్ బ్రాండ్. మాస్, క్లాస్ అనే తేడాలేకుండా ఇష్టపడే ప్రదేశాలు ఈ కాఫీ హౌస్ అవుట్ లెట్లు. సంప్రదాయం, వ్యామోహం, మేధో ఉద్దీపనల ప్రత్యేక సమ్మేళనానికి ప్రసిద్ధి చెందింది. వివిధ రాజకీయ, సాహిత్య, సామాజిక, విప్లవాత్మక ఉద్యమాలు ఇండియన్ కాఫీ హౌస్‌లలో రూపుదిద్దుకున్నాయి. ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ లో ఇండియన్ కాఫీ హౌస్ బహుళ రెస్టారెంట్లను కలిగి వుంది. దేశమంతటా అనేక నగరాలు, పట్టణాల్లో 500 కాఫీ హౌస్ శాఖలున్నాయి. వీటిని 13 సహకార సంఘాలు నిర్వహిస్తాయి. ఆధునిక కేఫ్‌ల నుంచి పోటీ, ఆర్థిక ఇబ్బందులు సహా అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ఇండియన్ కాఫీ హౌస్ అద్భుతమైన స్థితిస్థాపకతను కనబరిచింది. నేడు కార్మికుల సహకార సంఘాలకు ఒక నమూనాగా, దేశంలోని కార్మికుల స్వీయ నిర్వహణకు, స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచింది. కార్మికుల సామూహిక స్ఫూర్తిని చాటుతోంది. సమష్టి ప్రయత్నాలతో స్థిరమైన, శాశ్వతమైన సంస్థలను ఎలా సృష్టించవచ్చునో చెప్పడానికి నిదర్శనం ఇండియన్ కాఫీ హౌస్. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన సహకార సంస్థల్లో ఒకటైన ఈ సొసైటీ వ్యవస్థాపకులు సుప్రసిద్ధ కార్మిక నేత, కమ్యూనిస్టు నాయకుడు ఎ.కె.గోపాలన్!

**కాఫీ హౌస్‌ల ప్రస్థానం ఇలా..**

16వ శతాబ్దం నుంచి దేశంలో కాఫీని భారతీయులు పండిస్తున్నారు. అయితే కాఫీ హౌస్‌ల భావన 18వ శతాబ్దంలో మద్రాసు, కలకత్తాలో కొద్దిగా ప్రాచుర్యం పొందింది. బ్రిటీష్ పాలనలో కాఫీ హౌస్ చైన్‌ను కాఫీ సెస్ కమిటీ ప్రారంభించింది. మొదటి అవుట్‌లెట్ ను 1936లో ముంబైలోని చర్చ్ గేట్‌లో

ప్రారంభించారు. ఈ అవుట్‌లెట్ కు 'ఇండియా కాఫీ హౌస్' అని పేరు పెట్టారు. దీన్ని ఇండియన్ కాఫీ బోర్డ్ నిర్వహిస్తోంది. 1940 దశాబ్దిలో బ్రిటిష్ ఇండియాలో దాదాపు 50 కాఫీ హౌస్‌లు వుండేవి. దేశ విభజన తర్వాత పాకిస్తాన్ తన ప్రధాన నగరాల్లో భారతీయ కాఫీ హౌస్‌ల శాఖలను వారసత్వంగా పొందింది. మేధో చర్చలను ప్రోత్సహించడంలో సామాజిక ప్రదేశంగా కాఫీ హౌస్ వారసత్వాన్ని కొనసాగించింది. బ్రిటీష్ పాలకుల జాతివివక్ష విధానంలో భాగంగా, ప్రధానంగా యూరోపియన్లు మాత్రమే ఏర్పాటు చేసిన ఈ కాఫీ హౌస్‌లలోకి భారతీయులను అనుమతించలేదు.

**కార్మికుల సారథ్యంలో ఆవిర్భావం**

1950వ దశకం మధ్యలో కాఫీ బోర్డు భారతదేశంలోని వివిధ నగరాల్లోని అనేక కాఫీ హౌస్‌లను మూసివేసింది. ఆ సమయంలో ఉద్యోగులను తొలగిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. పెద్దసంఖ్యలో ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. ఈ చర్యకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాఫీ బోర్డ్ లేబర్ యూనియన్ ఆందోళనకు దిగింది. రోడ్డునపడ్డ కార్మికులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకుడు ఎ.కె.గోపాలన్ (ఎకెజి) నాయకత్వంలో ఉద్యమించారు. దేశమంతటా వివిధ రాష్ట్రాల్లో కాఫీ హౌస్ శాఖలను కార్మికులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమస్యపై అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను కార్మిక నేత గోపాలన్ సంప్రదించారు. కార్మికులే కాఫీ అవుట్‌లెట్లను నిర్వహించడానికి వర్కర్ కో–ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటుకు నెహ్రూ అంగీకరించారు. దీంతో ఎకెజి సారథ్యంలో ఇండియన్ కాఫీ వర్కర్స్ కో–ఆపరేటివ్స్‌గా సొసైటీ ఏర్పాటు చేశారు. ఇండియా కాఫీ బోర్డ్ కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. నెట్‌వర్క్ పేరును 'ఇండియన్ కాఫీ హౌస్'గా మార్చారు. దేశమంతటా వివిధ రాష్ట్రాల్లో కాఫీ హౌస్ శాఖలను ఏర్పాటు చేశారు. సహకార నమూనా ఉద్యోగాలను సంరక్షించడమే కాకుండా, కార్మికులకు యాజమాన్య అధికారాన్నిచ్చింది. చాలామంది కాఫీ బోర్డు ఉద్యోగులు తమ సమయాన్ని, డబ్బును, శ్రమను, జీవితాన్ని ఇండియన్ కాఫీ బోర్డ్ వర్కర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు కోసం అంకితం చేశారు. ఈ పరిణామం అప్పటివరకు బ్రిటీష్ గుత్తాధిపత్యంగా వున్న భారతదేశ కాఫీ హౌస్ సంస్కృతికి బ్రేక్ వేసింది.

**బెంగళూరులో తొలి అడుగు!**

కార్మికుల సారథ్యంలో మొదటి 'ఇండియన్ కాఫీ హౌస్' బెంగళూరులో 1957 ఆగస్టు నెలలో ఏర్పాటైంది. తర్వాత 1957 డిసెంబర్ 27న ఢిల్లీలో ప్రారంభమైంది. కేరళ, తమిళనాడు, పంజాబ్, కోల్‌కతా, పాండిచ్చేరి, త్రిసూర్, లక్నో, నాగ్‌పూర్, జబల్‌పూర్‌లలో శాఖలతో ఇండియన్ కాఫీ హౌస్ చైన్ దేశవ్యాప్తంగా విస్తరించింది. కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ (ట్రావెన్‌కోర్–కొచ్చిన్ ప్రాంతం)లో మొదటి సొసైటీని 1958 ఫిబ్రవరి 10న స్థాపించారు. ఇది దేశంలోనే నాలుగోది. ఈ సొసైటీని కార్మిక నేత ఎ.కె. గోపాలన్ ప్రారంభించారు. త్రిసూర్ సొసైటీ అధికార పరిధి త్రిసూర్ నుంచి తిరువనంతపురం వరకు వుంది. దీని మొదటి అధ్యక్షులుగా కమ్యూనిస్ట్ నాయకుడు, న్యాయవాది టి.కె.కృష్ణన్, కార్యదర్శిగా కాఫీ బోర్డు

## నేను కాఫీ హౌస్ సంస్కృతి పుత్రుణ్ణి: ప్రీతిష్ నంది

*కాలేజ్ స్ట్రీట్ కాఫీ హౌస్ లోనే దాదాపు నా స్నేహితులందరినీ కలిశానని కళాకారుడు, ప్రముఖ రచయిత, మీడియా ప్రముఖుడు, రాజకీయ నాయకుడు ప్రీతిష్ నంది తెలిపారు. 'నేను ఆ కాఫీ హౌస్ సంస్కృతి ఉత్పత్తిని' అని ఆయన వ్యాఖ్యానించారు. 'నేను ప్రెసిడెన్సీ కాలేజీలో నా మొదటి సంవత్సరంలో నేర్చుకున్న దానికంటే కాఫీ హౌస్‌లో ఎక్కువ నేర్చుకున్నాను. జీవితంలో మరెక్కడా సంపాదించిన దానికంటే ఎక్కువ మంది స్నేహితులను అక్కడ సంపాదించాను. ఓపెన్ మైండ్ అంటే ఏమిటో నాకు నేర్పింది. ఇది నా ఇల్లు. నా కళాశాల, నా విశ్వవిద్యాలయం. ఇది నేను కూర్చుని జీవిత పుస్తకాలను చదివే లైబ్రరీ. ఇక్కడ నేను చాలా కనుగొన్నాను. అది నాకు జీవితాంతం తోడుంటుంది. ఈ కాఫీ హౌస్‌లో రూకీని, శక్తి ఛటోపాధ్యాయ, సునీల్ గంగోపాధ్యాయ వంటి కవులతో కాఫీ పంచుకోవడం నాకు గుర్తుంది' అన్నారాయన. 'టాగోర్ అనంతర కాలంలోని ముగ్గురు గొప్ప కవుల్లో ఒకరిగా నేను భావించే శక్తి, కొన్ని సంవత్సరాల తర్వాత కాఫీ హౌస్‌లో కూర్చుని నా కవితలను ఆంగ్లం నుంచి అద్భుతమైన బెంగాలీలోకి అనువదించాడు. ఇక్కడ కలుసుకున్న వారి జాబితాలో సత్యజిత్ రే, రవిశంకర్, అలీ అక్బర్ ఖాన్, ఉస్తాద్ అమీర్ ఖాన్, జ్యోతిబసు, శోంభు మిత్రా, బాదల్ సర్కార్ వున్నారు' అంటూ ప్రీతిష్ నంది కాఫీ హౌస్ తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. బెంగాల్‌లోని అత్యుత్తమ, అత్యంత ప్రజాదరణ పొందిన నవలా రచయితల్లో ఒకరిగా ప్రీతిష్ నంది పేరు పొందారు.*

లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్.పరమేశ్వరన్ పిళ్లై ఎన్నికయ్యారు. మరో సొసైటీ 1958 ఆగస్టు 7న తలస్సేరిలో ప్రారంభమైంది. ఈ సొసైటీకి కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో శాఖలున్నాయి. ఇండియన్ కాఫీ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నేడు దేశమంతటా 500 కాఫీ షాపులు నిర్వహిస్తోంది. కేరళలో అధికంగా 51 కాఫీ షాపులు, 1809 మంది ఉద్యోగులను కలిగి వుంది. ప్రతి ఎన్.టి.పి.సి వ్యాపార యూనిట్‌లో, ప్లాంట్ క్యాంటీన్లలో ఇండియన్ కాఫీ హౌస్ అవుట్ లెట్లను నిర్వహిస్తోంది. ఈ క్యాంటీన్లు సబ్సిడీతో 24గంటలూ పనిచేస్తాయి.

**విశ్వసనీయ రిటైల్ బ్రాండ్..**

ఇండియన్ కాఫీ హౌస్ అత్యంత ప్రజాదరణ పొందిన, విశ్వసనీయమైన రిటైల్ బ్రాండ్. కాఫీ హౌస్ అవుట్‌లెట్లు తమ అద్భుత రుచులతో ప్రసిద్ధి చెందాయి. సంప్రదాయంగా, స్వచ్ఛమైన ఫిల్టర్ కాఫీని మాత్రమే సరఫరా చేస్తాయి. సరసమైన ధరలు, క్లాసిక్ సౌత్ ఇండియన్ వంటకాలతో సంవత్సరాలుగా పెద్దగా మారలేదు. ఫిల్టర్ కాఫీ, మసాలా దోశ, వడ, పన్నీర్ ఆమ్లెట్, కట్‌లెట్, ఇడ్లీ, శాండ్‌విచ్ వంటి వంటకాలు ఇండియన్ కాఫీ హౌస్ అనుభవానికి పర్యాయపదాలుగా మారాయి. ఇది మాస్, క్లాస్ అనే తేడాలేకుండా ఇష్టపడే ప్రదేశం. వేడి ఫిల్టర్ కాఫీ తాగడానికి చాలామంది ఐసిహెచ్‌లకు వస్తారు. ఆ తర్వాత మరో కాఫీ తాగుతారు. తీవ్రమైన పని షెడ్యూళ్ల తర్వాత వారు విశ్రాంతి తీసుకోడానికి ఇష్టపడే ప్రదేశం ఇది. వారిలో చాలామంది రెగ్యులర్‌గా తమకు ఇష్టమైన టేబుళ్లను ఆక్రమించుకుని కాఫీ సేవిస్తారు. ఐసిహెచ్ లో కాఫీ తయారుచేసే సుగంధ సారాన్ని ఏ బాటసారి అయినా విస్మరించలేరు. భారతీయ వస్త్రధారణలోని వెయిటర్లను, వేడి కాఫీని అందిస్తున్న తలపాగా వాలాలను మరచిపోలేరు. బెంగళూరులోని ఐసిహెచ్ మొదటిసారిగా లట్టే, మోచా, ఐస్డ్ కాఫీ వంటి విభిన్నమైన కాఫీ రుచులను కూడా పరిచయం చేసింది. టయర్-2 నగరాల నుంచి కాఫీ వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఆసక్తి వున్నవారికి శిక్షణ కేంద్రంగా కూడా కాఫీ బోర్డు ఈ సౌకర్యాన్ని ఉపయోగిస్తోంది.

## అంతర్జాతీయ గుర్తింపు

ఇండియన్ కాఫీ హౌస్ యు.కె. నుంచి 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' అంతర్జాతీయ అవార్డును సాధించింది. 1958 నుంచి భారతదేశం అంతటా సహకార ఉద్యమ చరిత్రలో అద్భుతమైన విజయగాథను రూపొందించి నందుకు ఈ అవార్డు ఓ గుర్తింపు.

ఐసిహెచ్ ఉద్యమం చరిత్రకు పురస్కారం

ఐసిహెచ్ ఉద్యమం గురించి కేరళ సహకార దిగ్గజం పరమేశ్వరన్ పిళ్లై మలయాళంలో రాసిన పుస్తకం 2007లో ఉత్తమ ఆత్మకథగా 'అబుదాబి శక్తి అవార్డు'ను గెలుచుకుంది.

## ఉద్దండులు, ఉద్యమాల ఉత్పత్తి కార్ఖానాలు!

ఇండియన్ కాఫీ హౌస్ అనేక రాజకీయ, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన వ్యక్తులు, ఉద్యమాల సంతానోత్పత్తి ప్రదేశం! ఒకప్పుడు ఐసిహెచ్‌కి రెగ్యులర్ కస్టమర్లుగా వున్న చాలామంది ఆనక ముఖ్యమంత్రులు, మంత్రులు, సినీ సూపర్ స్టార్లు, ప్రముఖ రచయితలు, న్యాయనిపుణులు, సామాజిక నాయకులయ్యారు. కానీ ఐసిహెచ్ మాత్రం అలాగే కొనసాగుతోంది. అదే పాత కాఫీ, అదే పాత సంప్రదాయం! వాస్తవానికి అదే పాత నవ్వుతో తలపాగా వున్న వెయిటర్లు, వెయిటర్ల స్ఫుటమైన తెల్లటి యూనిఫారాలు!

**కార్మికుల సంక్షేమానికి పెద్దపీట..**

చాలా పరిశ్రమల్లో వున్నట్టు ఐసిహెచ్ లో కార్మిక అశాంతి వంటి సమస్యలు లేవు. ఇక్కడ రాజకీయం లేదు. ఇది భారతీయ కాఫీ వర్కర్ల సొసైటీ. ఉద్యోగులే సహ-యజమానులుగా కలిసి కంపెనీ విధానాన్ని నిర్ణయిస్తారు. బయటి వాటాదారులు వుండరు. లాభాల్లో వాటా పొందుతారు. కాఫీ హౌస్‌లో పనిచేసే వెయిటర్లు, ఇతరులు కూడా వ్యాపారంలో వాటాను కలిగి వున్నారు. అందరూ 'యజమానులు' అయినందున, సంస్థలు ధరలను చాలా సహేతుకమైన స్థాయిలో ఎలా వుంచాయన్నది ఆసక్తికర అంశం.

## కన్నూర్ సొసైటీ టర్నోవర్ 90 కోట్లు

ఈ సొసైటీని 'ఇండియన్ కాఫీ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నెం.4317 కన్నూర్' అని పిలుస్తారు. 2022-23లో మొత్తం టర్నోవర్ రూ.89,89,55,474. నికర లాభం రూ.32,554,120. కన్నూర్ పరిధిలో కాసరగోడ్ నుంచి పాలక్కాడ్ వరకు అన్ని ప్రధాన పట్టణాల్లో 30 అవుట్‌లెట్లు పనిచేస్తున్నాయి.

# వ్యూహరచనల కేంద్రం కన్నాట్ ప్లేస్ కాఫీ హౌస్!

ఢిల్లీలోని అవుట్‌లెట్ 1957 నుంచి కన్నాట్ ప్లేస్‌లో వుంది. రాజధాని నడిబొడ్డున వున్న ఈ కేఫ్ విద్యార్థులు, సాహితీవేత్తలు, రాజకీయ కార్యకర్తలు, మేధావులు, ఇతరులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనలకు వ్యూహరచన చేయడానికి ఓ ముఖ్యమైన సమావేశ స్థలంగా ఉద్భవించింది. కప్పుల చప్పుడు, కాఫీ, కట్‌లెట్ల సువాసనల మధ్య ఈ రహస్య సమావేశాలు హుషారుగా జరుగుతాయి. కేవలం 35పైసల కప్పుతో, కాఫీ హౌస్ స్వేచ్ఛా చర్చల వేదికగా మారింది. ఇండియన్ కాఫీ హౌస్ అనధికారిక వార్తా కేంద్రంగా కూడా పనిచేసింది. రచయిత క్రిస్టిన్ విక్టోరియా మెజిస్ట్రెల్లి ప్లైస్ ఢిల్లీలోని ఇండియన్ కాఫీ హౌస్‌ను ఎమర్జెన్సీ సమయంలో ప్రతిఘటనకు కేంద్రంగా అభివర్ణించారు. 1976 మే 15న ముందస్తు నోటీసు లేకుండా ప్రతిఘటనా వేదికగా మారిన కాఫీహౌస్ ను ఖాళీ చేయమని న్యూఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ (ఎన్డిఎంసి) అధికారులు కార్మికులను ఆదేశించారు. మధ్యాహ్నానికి భవనాన్ని కూల్చివేశారు. ఈ ఘటన ప్రతిఘటనోద్యమానికి పెద్దదెబ్బ. ఇటీవలి సిఎఎ నిరసనలు, ఢిల్లీలో రైతుల నిరసన సమయంలో కూడా ప్రజాస్వామ్య స్థలంగా, విప్లవానికి చిహ్నంగా మిగిలిపోయిన ఇండియన్ కాఫీ హౌస్‌తో సహా అనేక కాఫీ షాపుల వద్ద చాలామంది కార్యకర్తలు గుమిగూడేవారు.

స్పష్టంగా లాభం వాని యజమానుల ఏకైక ధ్యేయం కాదు. తమ సాధారణ కస్టమర్లతో వారు పంచుకునే సంబంధాలు కాఫీ హౌస్, దాని నగరాల సాంస్కృతిక జీవితంలో పొందే ప్రత్యేక స్థానం కూడా ముఖ్యమైనవి. 'మేం సకాలంలో అన్ని ప్రయోజనాలు, ప్రమోషన్‌లను పొందుతాం' అని ఐసిహెచ్ మేనేజర్ మణియప్పన్ చెప్పారు. క్లీనర్లు బేరర్లుగా పదోన్నతి పొందితే ఆకుపచ్చ బెల్ట్, ఆకుపచ్చ బ్యాండ్‌తో కూడిన తలపాగా ధరిస్తారు. తదుపరి స్థాయిలో హెడ్ అసిస్టెంట్ బేరర్. ఈ స్థాయిలో వారు తమ ఛాతీపై పిన్ చేసిన ఆకుపచ్చ పట్టా (రొమ్ము కవచంలా) ధరిస్తారు. (కొన్నిచోట్ల పట్టాకు బదులుగా నడుము చుట్టూ చీరను ధరిస్తారు) తలపాగాపై ఉన్న ఆకుపచ్చ బ్యాండ్ బంగారు రంగుతో వుంటుంది. అగ్రస్థానంలో వున్న సూపర్‌వైజర్లు స్ఫుటమైన తెల్లటి కాటన్ షర్టు, ప్యాంటు ధరిస్తారు.

**శ్రేయోభిలాషుల సహాయం**

బెంగళూరు కాఫీ హౌస్ దాని ప్రాంగణం నుంచి బయటకు వెళ్లవలసి వచ్చినప్పుడు, దాన్ని తరలించడానికి ఒక యువ రెగ్యులర్ రూ. 30,000 విరాళంగా ఇచ్చాడని కథనం. అదేవిధంగా కోల్‌కతా కాఫీ హౌస్ కూడా కష్టతరమైన దశలో వున్నప్పుడు సాహితీవేత్తల అభ్యర్థనల కారణంగా ప్రభుత్వ సహాయం పొందింది. ఇలాంటి శ్రేయోభిలాషుల గురించి ఎన్ని సంస్థలు గొప్పగా చెప్పుకోగలవు?. సంభాషణ, స్నేహం, సంస్కృతికి కూడా స్థానం వున్న వ్యాపారం కాఫీ హౌస్.

**రాజకీయ, సాహిత్య సాంస్కృతిక ఉద్యమ కేంద్రాలు..**

భారతదేశ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చరిత్రలో ఇండియన్ కాఫీ హౌస్ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి వుంది. అనేక కాఫీ హౌస్‌లు ప్రసిద్ధ కవులు, రచయితలు, రామ్‌మనోహర్ లోహియా వంటి రాజకీయ దిగ్గజాల కారణంగా ప్రసిద్ధి చెందాయి. ఈ కాఫీ హౌస్‌లు కేవలం కాఫీని ఆస్వాదించడానికి మాత్రమే కాదు, మేధోపరమైన ప్రసంగాలు, విప్లవాత్మక ఆలోచనలకు శక్తిమంతమైన కేంద్రాలయ్యాయి. స్వేచ్ఛా ఆలోచనలు, సజీవ చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని ఐసిహెచ్ సృష్టించింది. ఒక కప్పు వేడి కాఫీ, సంభాషణ ఎల్లప్పుడూ ఒకదానితో ఒకటి కలిసి వుంటాయి. అందువల్ల దేశంలోని ప్రఖ్యాత కవులు, చిత్ర నిర్మాతలు, రాజకీయ నాయకులు, కార్యకర్తలకు ఇండియన్ కాఫీ హౌస్‌లు సరైన 'అడ్డా'గా మారాయి. భారతీయ మేధావులు, రచయితలు, విప్లవకారులు, విద్యావేత్తలకు కేంద్రాలయ్యాయి. స్వాతంత్ర్య పోరాటం నుంచి ఎమర్జెన్సీ తర్వాత ఇప్పటివరకూ జరిగిన అనేక రాజకీయ, సామాజిక, సాహిత్య, విప్లవాత్మక ఉద్యమాలు ఇండియన్ కాఫీ హౌస్‌లలో రూపు దిద్దుకున్నాయి. కొందరు కవులు, రచయితలు, కాఫీ హౌస్ సంస్కృతితో ప్రభావితమయ్యామని పేర్కొన్నారు. కాఫీ దుకాణాలు యథాతథ స్థితిని సవాలు చేయడానికి ధైర్యం చేసేవారికి ముఖ్యమైన అభయారణ్యాలుగా ఉద్భవించాయి. ఇండియన్ కాఫీ హౌస్ భారతదేశ సామాజిక-సాంస్కృతిక పరిణామానికి సంబంధించిన ఒక సజీవ మ్యూజియం. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరంతరంగా తన వారసత్వానికి విలువనిచ్చే దేశ స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుంది.

సందర్శించేవారికి ఇది చరిత్ర భాగాన్ని అనుభవించడానికి, శక్తిమంతమైన చర్చల్లో పాల్గొనడానికి బాగా తయారుచేసిన కప్పు కాఫీకి సంబంధించిన సాధారణ ఆనందాన్ని ఆస్వాదించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. బ్రిటిష్ వలస పాలనలో కూడా కాఫీ హౌస్‌లు బ్రిటీష్ మేధావులకు ఇష్టమైన సమావేశ స్థలాలుగా విలసిల్లాయి.

**బెంగళూరులో ఇష్టమైన ప్రదేశం!**

బెంగళూరు అంబేద్కర్ రోడ్‌లోని ఇండియా కాఫీ హౌస్ (ఐసిహెచ్) విధాన సౌధ, హైకోర్టు, పక్కనే వున్న ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వినియోగదారులకు ఇష్టమైన ప్రదేశం. అలహాబాద్‌లోని ఇండియన్ కాఫీ హౌస్ (ఇప్పుడు ప్రయాగ్‌రాజ్)లో ఫిరాక్ గోరఖ్‌పురి వంటి కవులు తరలివచ్చి జ్ఞానోదయమైన చర్చలు జరిపారు. హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలోని ఇండియన్ కాఫీ హౌస్ బ్రాంచ్ కూడా నగరంలోని మేధావుల సిట్టింగులకు ప్రసిద్ధి. మేధో చర్చల కేంద్రంగా పిలుస్తారు. డాక్ బంగ్లా రోడ్‌లో వున్న పాట్నాలోని కాఫీ హౌస్‌లో హిందీ రచయిత ఫణీశ్వర్ నాథ్ రేణు వంటివారు ఎన్నెన్నో చర్చలు నిర్వహించారు. కాఫీ హౌస్ ప్రతిచోటా ఒక ప్రసిద్ధ గమ్యస్థానంగా మారింది.

**కేరళలో రాజకీయ, సాహిత్యచర్చలకు హాట్‌స్పాట్!**

చరిత్ర అంతటా, భారతీయ కాఫీ హౌస్‌లు ముఖ్యమైన రాజకీయ, సామాజిక ఉద్యమాలను చర్చించి ప్రణాళికాబద్ధం చేసిన ప్రదేశాలు. కేరళలో కూడా ఐసిహెచ్ రాజకీయ చర్చకు హాట్‌స్పాట్. ఇతర రెస్టారెంట్లతో పోల్చితే ధర కూడా వినియోగదార్లకు అందుబాటులో వుంటుంది. దేశంలోని పురాతన కాఫీ షాప్ చైన్‌లలో ఐసిహెచ్ ఒకటిగా నిలిచింది. మేధావులు, కార్యకర్తలు, కమ్యూనిటీ సమావేశాలకు ఇండియన్ కాఫీ హౌస్ ఒక ప్రత్యేక స్థలంగా గుర్తింపు పొందింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, కోర్బా, దుర్గ్, భిలాయ్, బిలాస్‌పూర్, రాయ్‌గఢ్, జగదల్‌పూర్ వంటి పట్టణ కేంద్రాల్లో బహుళ రెస్టారెంట్లను కలిగి వుంది.

**కోల్‌కతాలో సాహిత్య సమావేశాలకు వేదిక!**

దేశమంతటా ముఖ్యంగా కోల్‌కతాలో ఐసిహెచ్ కి విపరీతమైన క్రేజ్ వుంది. ఇండియన్ కాఫీ హౌస్‌కు కోల్‌కతాలో కాలేజ్ స్ట్రీట్ బ్రాంచ్, సెంట్రల్ అవెన్యూ బ్రాంచ్, మెడికల్ కాలేజ్ కోల్‌కతా బ్రాంచ్, జాదవ్‌పూర్ బ్రాంచులున్నాయి. ఇవి విద్యార్థులు, యువతకు ఇష్టమైన హ్యాంగ్-అవుట్ ప్రదేశాలు. తరచూ వచ్చే అనేక మంది పాతకాపులనూ వీటిల్లో చూడొచ్చు. కాలేజ్ స్ట్రీట్‌లో అత్యంత ప్రసిద్ధ అవుట్‌లెట్ వుంది. ఈ కాఫీహౌస్ దేశవ్యాప్త గుర్తింపు పొందింది. కోల్‌కతాలోని మహానుభావులు, ఆనాటి ఆలోచనాపరులు, స్థానిక ప్రముఖులు అందరూ అక్కడికి వెళ్లేవారు. చలనచిత్ర నిర్మాతలు సత్యజిత్ రే, మృణాల్ సేన్, అమర్త్య సేన్, అపర్ణా సేన్, రిత్విక్ ఘటక్, సునీల్ గంగోపాధ్యాయ, నటుడు సౌమిత్ర ఛటర్జీ వంటి ప్రముఖులు సహా దిగ్గజ కవులు, కళాకారులు, చిత్రకారులకు, సాహితీవేత్తలకు ఈ ప్రదేశం ఒక సమావేశ వేదికగా మారింది. మన్నాడే పాడిన ప్రసిద్ధ పాట 'కాఫీ హౌస్-ఎర్ సెయి అడ్డా-టా' ఈ కాఫీ హౌస్ ఆధారంగా రూపొందించిందే. నచికేత చక్రవర్తి ప్రసిద్ధ పాట 'కాఫీ హౌస్', 'అజ్ బోచోర్ దోష్ పోర్ దీర్ఘోస్వాస్ కోరే భోర్' కూడా కాఫీ హౌస్ నుంచి ప్రేరణ పొందినదే. కాఫీ హౌస్ ప్రారంభమైనప్పటి నుండి నేటివరకు అసంఖ్యాకమైన బహుముఖ వ్యక్తుల కలయికగా చారిత్రక ప్రాముఖ్యత పొందింది. కలకత్తా (కోల్‌కతా) సాంస్కృతిక చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది.

## French Mathematician Sophie Germain is the first woman to win the Paris Academy of Sciences' prize on 8.1.1816

Marie-Sophie Germain was French mathematician, physicist, philosopher and pioneer of elasticity theory. Despite opposition from parents and difficulties by the society she studied from books in her father's library. Women were not permitted to study. She learnt through correspondence with mathematicians like Lagrange, Legendre and Gauss under the pseudonym of Monsieur Le Blanc. With prejudice against women she worked independently in her life. Gauss recommended her an honorary degree. But was never given. Her work on Fermat's Last Theorem provided foundation for mathematicians for hundreds of years after. Born on 1.4.1776 in Paris, France, Germain died of breast cancer on 27.6.1831 at 55.

# సీనియర్ జర్నలిస్టు నాగరాజు మృతి



హైదరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు వై. నాగరాజు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 12న మృతి చెందారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. నాగరాజుకు భార్య,ఒక కూతురు. 1990 దశకంలో ఆంధ్రజ్యోతిలో కూకట్ పల్లి ఏరియా రిపోర్టర్‌గా చేరిన నాగరాజు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో రిపోర్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం సొంత వార పత్రికను నడుపుతున్నారు. నిజాం పేటలో నివాసం ఉంటున్న నాగరాజు ఎల్ ఎల్ బీ కూడా పూర్తి చేశారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు.



**సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్‌లోని కొన్ని అధికరణాలను తొలగించాలని కోరుతున్న విపక్ష నాయకులు గౌరవ్ గొగొయ్, జాన్ బ్రిటాస్, ప్రియాంక చతుర్వేది**



**కోటవురట్ల మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏప్రిల్ 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తున్న శాసనమండలి మాజీ సభ్యులు డీవీ సూర్య నారాయణ రాజు**

# న్యాయ పోరాట యోధుడు సంజయ్ సింఘ్వీ కన్నుమూత



వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని కాపాడాలని 'ధర్మయుగ్' పోరాటం చేసిన లాయర్ సంజయ్ సింగ్వీ కన్నుమూశారు. వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు కాకుండా న్యాయ పోరాటం చేసిన ముంబైకి చెందిన అడ్వకేట్ సంజయ్ సింగ్వీ కాన్సర్‌తో మరణించారు. ఆయన వయసు అంత ఎక్కువేమి కాదు, సుమారు అరవై సంవత్సరాలు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు. ముంబై వెలుపలి వారికి బహుశా ఆయన పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. వారి జీవితం కార్మిక వర్గ ఉద్యమానికి అంకితమైంది. వారు గొప్ప, అంకితభావంతో పనిచేసిన కమ్యూనిస్ట్. వారి తండ్రి, శ్రీ సింగ్వీ, భారతదేశంలోని అగ్రగామి న్యాయవాదుల్లో ఒకరు. 29 సంవత్సరాల క్రితం, సంజయ్ సింగ్వీ తన సామర్థ్యం, నైపుణ్యం, కృషితో 'ధర్మయుగ్' పత్రిక ఉద్యోగుల పక్షాన వాదించారు. దీని ఫలితంగా 'ధర్మయుగ్' లోని 15 మంది ఉద్యోగుల ఉద్యోగాలు కాపాడబడడమే కాక, 'నవభారత్ టైమ్స్' పత్రిక విక్రయించే కార్యక్రమం పూర్తిగా ఆగిపోయింది. అంతేకాక, దేశవ్యాప్తంగా లక్షలాది జర్నలిస్టుల ఉద్యోగాలు కాపాడబడ్డాయి. ఎందుకంటే ఆ కేసు ఓడిపోయి ఉంటే, 'వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ 1955' అప్పుడే రద్దు అయి ఉండేది.

భారతదేశంలోని లక్షలాది జర్నలిస్టులకు సంజయ్ సింగ్వీ, వారి తండ్రి శ్రీ సింగ్వీ ప్రతిభ, కార్మిక వర్గం పట్ల వారి నిబద్ధత గురించి తెలియక పోవచ్చు.

ఆ కేసులో సుప్రీంకోర్టు లో విజయం సాధించడంలో వారి పాత్ర కీలకం. సాయన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, సాహిత్యాన్ని అభిమానించే వారు. వారు ఇప్పుడు మన దేశంలో అంతరించిపోతున్న పాత తరం వారు. వారు కమ్యూనిస్టు విప్లవం విజయం సాధించాలనే ఆశయం కోసం జీవిత కాలం పనిచేశారు.

**ఎన్.ఎ.జె సంతాపం**

మూడు దశాబ్దాల కిందటే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని కాపాడేందుకు న్యాయ పోరాటం చేసి ఇటీవల కన్నుమూసిన న్యాయవాది సంజయ్ సింఘ్వీ మృతికి నేషనల్ అలయెన్స్ అఫ్ జర్నలిస్టు అధ్యక్షులు ఎస్.కె.పాండే, సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్యలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశంలోని జర్నలిస్టులందరికీ తీరని లోటు. ఆ లోటు ఎవరూ పూడ్చలేనిది.




చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 22న జరిగిన ఫెడరేషన్ మహాసభ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, మురళీమోహన్‌లతో పాటు జిల్లా ప్రముఖులు



పుంగనూరులో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ ప్రతినిధులు




ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో చలివేంద్రం ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ పి.శ్రీనివాసులుతో ఎపిబిజెఎ జిల్లా నాయకులు